


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం,
అక్టోబర్ 6, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## కాలకేయ ముఠాలా మారారు: సీఎం రేవంత్

- రాష్ట్ర ప్రభుత్వం ఏ మంచి కార్యక్రమం చేపట్టినా అడ్డుపడుతున్నారు
- బీఆర్ఎస్ నేతలపై సీఎం రేవంత్ మండిపాటు
- వారి ఫామ్‌హౌస్‌ల కోసం మూసీ వాసులను కవచంగా వాడుకుంటున్నారు..
- ప్రజల ఆస్తి తగ్గుతుంటే.. మీ ఆస్తులెలా పెరిగాయి?
- మూసీ నిర్వాసితులను అనాథలను చేయం.. అండగా ఉంటాం..
- వారికి అంబర్‌పేట పోలీస్ అకాడమీ, మలక్‌పేట రేస్‌కోర్స్ స్థలాల్లో ఇళ్లు కట్టిస్తాం

గన్‌ఫౌండ్రీ (హైదరాబాద్): రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మంచి చేసేందుకు ఏ కార్యక్రమం చేపట్టినా కొంయిదురు కాలకేయ ముఠాలా అడ్డుపడుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. వాళ్లు గత పదేళ్లులో వందల ఎకరాల్లో ఫామ్‌హౌస్‌లు నిర్మించుకుంటే.. నిరుపేద ప్రజలు మాత్రం మురుగునీరు, కలుషిత వాతావరణంలో నివసిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం మూసీ నిర్వాసితులకు అన్నివిధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. శనివారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ప్రభుత్వం ఆధ్వర్యంలో కేంద్ర మాజీ మంత్రి జి.వెంకటస్వామి (కాకా) 95వ జయంతి వేడుకలను నిర్వహించారు. సీఎం రేవంత్ ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. వివరాలు ఆయన మాటల్లోనే.. "ప్రజాప్రభుత్వం నిరుపేదలకు అండగా ఉంటుందే తప్ప అన్యాయం చేయబోదు. కొందరు వ్యక్తులు తమ ఫామ్‌హౌజ్‌లను రక్షించుకోవడం కోసం మూసీ నిర్వాసితులను ఒక రక్షణ కవచంలా వాడుకుంటున్నారు. వారి కుట్రలను అర్థం చేసుకోవాలి. మూసీ నిర్వాసితులను ప్రభుత్వం అనాథలను చేయదు. వారికి ప్రత్యామ్నాయం ఏర్పాటు చేసే బాధ్యత ప్రభుత్వానిదే. మూసీ రివర్, బఫర్ జోన్లలో ఉన్న నిరుపేదలను ప్రభుత్వం ఆదుకుంటుంది. పేదలకు మేలు చేసే విషయంలో విపక్ష నేతలతో సహా ఒక కమిటీ వేస్తాం. పేదలకు మేలు జరిగేలా తగు సూచనలు చేయాలి. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు సచివాలయానికి రావాలి. వారితోపాటు నేను, డిప్యూటీ సీఎం, అధికారులు కూర్చుందాం. మూసీ ప్రణాళికలపై చర్చిద్దాం. ప్రజలకు ఇళ్లు ఇస్తే మేలు జరుగుతుందా? లేక డబ్బులిస్తే మేలు జరుగుతుందా అనే విషయాలపై ఆలోచిద్దాం.

**మూసీని కాపాడుకోవాలి..**

మూసీ నది, చెరువులు, కుంటలు చివరకు నాలాలను సైతం ఆక్రమించారు. ఇలాగే వదిలేస్తూ.. మూసీ నదిని మూసేద్దామా? 1908లో వరదలు వచ్చినప్పుడు జరిగిన విపత్తు వంటివి పునరావృతం కావొద్దంటే మూసీని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతగానో ఉంది. గుజరాత్‌లో సబర్మతి నదిని నరేంద్ర మోదీ ప్రక్షాళన చేస్తే చప్పట్లు కొట్టిన బీజేపీ నాయకులు.. మూసీ ప్రక్షాళన అంటే మాత్రం ఎందుకు సహకరించడం లేదు?

**ఆస్తుల లెక్కలు చూద్దామా?**

తెలంగాణ ప్రజల ఆస్తులు తగ్గుతుంటే.. గత ప్రభుత్వంలోని వారి ఆస్తులు ఎలా పెరిగాయి? 2004లో కేసీఆర్, 2005లో హరీశ్‌రావుల ఎన్నికల అఫిడవిట్ల నుంచి.. ఇప్పటి వాళ్ల

(మిగతా 2వ పేజీలో)



## బీసీ కుల వృత్తుల వారిని కలుపుకొని బీసీ నాయకుల రాజకీయ బలోపేతంకై.!

**బీసీల ఐక్యతకై ఆర్థిక అభివృద్ధికై రాజకీయ ఎదుగుదలకై తెలంగాణలో మరో ఉద్యమ స్వచ్ఛంద సంస్థ..!**

**విజయదశమి పర్వదినాన సందర్భంగా సంస్థ పేరు ప్రకటన.**

వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్ : తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లోని బీసీ కుల వృత్తుల వారిని, గ్రామీణ ప్రాంతం, బస్తీ ప్రాంతం, నుంచి పట్టణ ప్రాంతం వరకు రాజకీయాలు చేస్తున్న బీసీ నాయకులపై సుదీర్ఘంగా 40 సంవత్సరాల కు పైగా కఠోర అధ్యయనం చేసి బీసీ వాదంతో డబ్బు ప్రమేయం లేకుండా బిసి నాయకులు రాజకీయాల్లో రాణించాలంటే ఒకే ఒక మార్గం అంటూ మన ముందుకు వస్తున్న "కటకం " బీసీల ఐక్యతకు వారి రాజకీయ ఎదుగుదలకు, ఆర్థిక ఎదుగుదలకు శ్రీకారం చుట్టుతూ రిటైర్డ్ ఎంప్లాయిస్ తో రాజకీయ విశ్లేషకులతో యువజన సంఘాల నాయకులతో స్వచ్ఛంద సంస్థల అధిపతులతో మేధాల వర్గాలతో పలుమార్లు సమావేశాలు నిర్వహించి అభిప్రాయాలు సేకరించి బీసీలకు రాజకీయ ఎదుగుదల కోసం అందరి సమిష్టి నిర్ణయంతో విజయదశమి సందర్భంగా స్వచ్ఛంద సంస్థ ప్రకటనతో ముందడుగు వేస్తున్న కటకం .! వారితోపాటు వేలాదిమంది కదలిక. ! పోరుకు మేము సైతం సిద్ధమంటున్న బీసీ సామాజిక వర్గం



## రుణమాఫీకి తెలంగాణ రైతుల ఎదురుచూపు

**బూటకపు హామీలు ఇచ్చిన కాంగ్రెస్**

**మహారాష్ట్రలో ప్రధాని మోదీ విమర్శ**

ముంబై: తెలంగాణలో రైతులకు రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ బూటకపు

2లో



## సీఎంపై పరువునష్టం దావా వేస్తా..

- అడ్డగోలుగా మాట్లాడిన మంత్రినీ వదలను
- మూసీ గబ్బంతా సీఎం, మంత్రుల నోట్లోనే: కేటీఆర్
- హైడ్రాకు చట్టబద్ధత.. గెజిట్ విడుదల
- కొడంగల్‌లో రెడ్డికుంటలో రేవంత్‌రెడ్డి ఇల్లు
- సీఎంకు దమ్ముంటే.. ఆ ఇల్లు కూలగొట్టాలి: కేటీఆర్
- రంగారెడ్డి జిల్లా కందుకూరులో బీఆర్ఎస్ రైతు ధర్నా

రంగారెడ్డి అర్బన్/కందుకూరు/మహేశ్వరం,అక్టోబరు5 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి సీఎం రేవంత్‌రెడ్డిపై, రాష్ట్ర మంత్రులపై తీవ్ర విమర్శలు చేశారు. మూసీ గబ్బు అంతా ముఖ్యమంత్రి నోట్లో, మంత్రుల నోట్లోనే ఉందని, సీఎం మాటలు రోత పుట్టించేలా ఉన్నాయని అన్నారు. రేవంత్ గబ్బు మాటల విషయంలో ఇప్పటివరకు ఊరుకున్నామని, ఇక నుంచి ఊరుకునే ప్రసక్తే లేదని చెప్పారు. తర్వలోనే ముఖ్యమంత్రిపై పరువు నష్టం దావా వేస్తానని ప్రకటించారు. తనపై అడ్డగోలుగా మాట్లాడిన మంత్రిని కూడా వదిలిపెట్టబోనని, క్షమాపణ చెప్పేదాకా సివిల్, క్రిమినల్ కేసులు వేస్తానని స్పష్టం చేశారు. శనివారం రంగారెడ్డి జిల్లా కందుకూరులో నిర్వహించిన రైతు ధర్నాలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సబితా ఇంద్రారెడ్డి ముగ్గురు కొడుకులకు ఫాంహౌసలు ఉన్నాయంటున్నారని, అవి ఎక్కడున్నాయో సీఎం చెబితే తామే కూలగొడతామని అన్నారు. "రేవంత్‌రెడ్డీ నీ కళ్లు చల్లబడతాయనుకుంటే మావి కూలగొట్టి అక్కడికే ఆపెయ్. పేదవాళ్ల జోలికి మాత్రం వెళ్లకు" అని అన్నారు. మూసీ పరివాహక ప్రాంతంలో 50 ఏళ్ల క్రితం ఇల్లు కట్టుకున్నవారిని ఆక్రమణదారులు, కబ్జాదారులు అంటున్నారని మండిపడ్డారు.

**రెడ్డికుంటలో రేవంత్ ఇల్లు..**

కొడంగల్‌లో రేవంత్‌రెడ్డి సొంత ఇల్లు రెడ్డికుంటలో ఉందని, ఆయన అన్న తిరుపతిరెడ్డి ఇల్లు దుర్గం చెరువులో ఎఫ్‌టీఎల్‌లో ఉందని కేటీఆర్ ఆరోపించారు. దమ్ముంటే ముందు వాటిని కూలగొట్టి.. తర్వాత పేదోళ్ల వద్దకు రావాలన్నారు. చారాణా రుణమాఫీ చేసి మొత్తం మాఫీ చేశామని ప్రచారం

(మిగతా 2వ పేజీలో)



## ఫిలిప్పీన్స్‌కు మన బియ్యం

**ఆ దేశ వ్యవసాయశాఖ మంత్రితో మంత్రి ఉత్తమ్ వీడియో కాన్ఫరెన్స్**



## హైడ్రాను జిల్లాలకు కూడా విస్తరిస్తాం

**టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్**

## తీరు మారని టీడీపీ: వైఎస్ జగన్

- తిరుమల లడ్డూ ప్రసాదంపై ఇంకా కొనసాగుతున్న రాజకీయం
- ఎక్స్ వేదికగా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ ధ్వజం
- చంద్రబాబుపై సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసినా అదే వైఖరి
- రాజకీయ దుర్బుద్ధితో భక్తుల మనోభావాలను దెబ్బ తీసిన బాబు
- వాటన్నింటినీ పూర్తిగా అర్థం చేసుకున్న సుప్రీంకోర్టు
- పొలిటికల్ డ్రామా చేయొద్దంటూ అక్షింతలు
- రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'సిట్' రద్దు



అమరావతి: సుప్రీంకోర్టు న్యాయమూర్తులు చంద్రబాబునాయుడుపై తీవ్ర వ్యాఖ్యలు చేసినప్పటికీ లడ్డూ ప్రసాదం విషయంపై టీడీపీ ఇంకా రాజకీయం చేస్తూనే ఉందని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు,

## ఆదిలాబాద్ నుండి ఆర్ట్స్ కాలేజీ వరకూ

# పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 5. : తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు కోసం ఆదిలాబాద్ నుండి ఆర్ట్స్ కాలేజీ వరకూ పాదయాత్ర నిర్వహిస్తున్నట్టు తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దాసర్ల శ్రీశైలం పేర్కొన్నారు. ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద పాదయాత్ర వాల్ పోస్టర్ ను ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ హాజరై ఆవిష్కరించారు. అనంతరం ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్, రాష్ట్ర అధ్యక్షులు దాసర్ల శ్రీశైలం మాట్లాడుతూ తెలంగాణ కల సాకారం చేసుకునేందుకు జరిగిన నాటి పోరాటంలో సకల జనుల పాత్ర మరువలేనిదన్నారు. ఉద్యమంలో ఎంతోమంది ప్రాణ త్యాగం చేశారని అరెస్టులు, లాఠీ చార్జీలు, దాడులు, జైలు జీవితాలు అన్నింటిని ఎదిరించి కొట్లాడి ప్రత్యేక రాష్టం సాధించుకున్నామన్నారు. అందుకు ఫలితంగా 10 సంవత్సరాల పాటు కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని పరిపాలించిందన్నారు.అందరికీ న్యాయం చేస్తాడని ఉద్యమకారులు నమ్మికోవడం జరిగిన వారికి న్యాయం జరగలేదని ఆరోపించారు. ఉద్యమకారుల సహకారం వల్లనే రెండుసార్లు అధికారం చేపట్టగలిగింది కేసీఆర్ ప్రభుత్వం కానీ ఉద్యమకారులకు ఎలాంటి న్యాయం జరగలేదని ఎద్దేవ చేశారు. కెసిఆర్ కుటుంబ పాలనలో ఉద్యమకారులు గౌరవ, మర్యాదలకు గానీ కనీసం ఎలాంటి గుర్తింపుకు నోచుకోలేదన్నారు. ఈ నేపథ్యంలోనే ఈ నెల 15 నుండి 29 వరకు ఆదిలాబాద్ నుండి ఓయూ ఆర్ట్స్ కళాశాల వరకు పాదయాత్ర చేపడుతున్నామని అందరూ మద్దతు తెలిపి ర్యాలీలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలోపే ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరిస్తే ఉద్యమకారులంతా కాంగ్రెస్ పార్టీకి పూర్తిస్థాయిలో మద్దతు తెలియజేస్తారన్నారు.



ప్రొ.కోదండరాం,ప్రొ.గాలి వినోద్ కుమార్, కాశీం, కంచ ఐలయ్య, నాడు తెలంగాణా కోసం పాటలు పాడి ఉద్యమాన్ని ఉవ్వెత్తున నడిపించిన కవులు అందెశ్రీ,గోరేటి వెంకన్న, విమలక్క,ఏపూరి సోమన్న,జాయింట్ యాక్షన్ కమిటీ ప్రతినిధులు పాదయాత్రకు, మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చొప్పరి శంకర్ ముదిరాజ్, విద్యాసాగర్, శ్యాంసుందర్, మాజీ కార్పొరేటర్ యాదయ్య, ఆలకుంట కుమార్, గోపాల్ నాయక్, బొంత వెంకటయ్య తోపాటు పలువురు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో కాకా జయంతి వేడుకలు



మందమర్రి అక్టోబర్ 5: వార్త మిర్రర్ ప్రతినిధి : మాజి కేంద్ర మంత్రి గడ్డం వెంకట స్వామి జయంతి వేడుకలు శనివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.శనివారం మున్సిపల్ కమిషనర్ నిలిగొండ వెంకటేశ్వర్లు కాకా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ హైదరాబాదులో వేలాది మంది పేదల కోసం భూ పోరాటం చేసి ఇంటి స్థలాలు ఇప్పించి గుడిసెల వెంకట స్వామిగా పేరు గడించారని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో నిర్విరామంగా తుది శ్వాస వరకు ఉద్యమమే ఊపిరిగా పోరాడిన యోధుడు, నిజాం పాలన ధిక్కరించిన ధైర్యశాలి, నిరుపేదల పక్షాన నిలిచిన కార్మిక, శ్రామిక, బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం అనుక్షణం పోరాడిన నాయకుడు, గల్లీ నుంచి ఢిల్లీ వరకు అలుపెరుగని నిస్వార్థ రాజకీయ మహానేత అని ఆయన సేవలను కొనియాడారు .దేశవ్యాప్తంగా వివిధ కార్మిక సంఘాలకు నాయకత్వం వహించి, సింగరేణి సంస్థలను కాపాడడంతోపాటు లక్షలాది మంది కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించిన గొప్ప నేత అని దేశంలో పెన్షన్స్ స్కీంను తీసుకువచ్చి కార్మిక వర్గానికి అండగా నిలిచిన మహనీయుడు అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మేనేజర్ పి కృష్ణ ప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్ వి శ్యాంసుందర్, సీనియర్ అసిస్టెంట్లు బంగారి శ్రీనివాస్, ఏ రాణి, జూనియర్ అసిస్టెంట్లు ఈ వసంత్, బి ప్రదీప్ కుమార్, పున్నం చందర్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ యం గోపికృష్ణ, డాటా ప్రాసెసింగ్ ఆఫీసర్ బి శ్యాంబాబు, సిస్టం అసిస్టెంట్ వి ప్రభాకర్,మెప్మా రిసోర్స్ పర్సన్ లు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**ఎంపీడీఓ కార్యాలయంలో..**

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బడుగుల ఆశాజ్యోతి గడ్డం వెంకట స్వామి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.కాకా చిత్రపటానికి ఎంపీడీవో రాజేశ్వర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు,కార్మిక వర్గానికి ఆయన చేసిన సేవలు నిరంతరం ప్రజల మనస్సులో నిలిచిపోతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీఓ రజియా సుల్తానా, కార్యాలయం అధికారులు పాల్గొన్నారు.

# గుంపు మేస్త్రి కడుతాడు... చిట్టినాయుడు కూల్చుతాడు..

- ఫాక్స్ కాన్ కంపెనీ కి వెళ్లి రేవంత్ ఏం చేస్తారు ?
- కనీస మద్దతు ధర కు అదనంగా వరికి 500 రూపాయలు ఇస్తా అని చెప్పి మోసం చేస్తున్నారు
- రాష్ట్రంలోని అన్ని వర్గాలను రేవంత్ మోసం చేస్తున్నారు
- పండగ.. పండగ మాదిరిగా లేకుండా చేశారు
- ఇందిరమ్మ ఇళ్లు కడతా అంటే ఓట్లు చేశారు.. కులగొడతా అంటే ఓట్లు వేయలేదు
- ఆరు గ్యారంటీల హామీలు కు పైసలు లేవు.. కానీ మూసీ సుందరీకరణ చేస్తారట
- మూసీ సుందరీకరణ తో కమీషన్లు కొట్టేయాలని చూస్తున్నారు
- పథకాలు అమలు చేస్తే.. కమీషన్ రాదు.. అందుకే మూసీ అంటున్నారు
- కాంగ్రెస్ నేతలు గ్రామాలకు తిరగలేని పరిస్థితి వచ్చేది
- దాసర్లపల్లి లో కెసిఅర్ ఫార్మ్ హౌస్ ఉండేది
- కందుకూరు అంటే నాకు ప్రత్యేక అభిమానం
- రైతుల సంఘటితం అయితే పెద్ద పెద్ద వాళ్ళే కతం అయ్యారు
- కందుకూరు రైతు ధర్నా స్ఫూర్తితో ప్రతి పల్లెలో ఆందోళనకు సిద్ధం కావాలి
- ట్రిపుల్ ఆర్ అలైన్ మెంట్ మార్చడానికి కోమటి రెడ్డి ప్రయత్నిస్తున్నారు
- మూసీ కంపు అంతా సిఎం నోట్లో నే ఉంది
- రేవంత్ మీద కూడా పరువు నష్టం దావా వేస్తా త్వరలో
- ఇప్పటికే మంత్రి మీద కేసు వేశాను
- మోడీకే భయపడలేదు.. చిట్టి నాయుడు కి భయపడతమా
- రేవంత్ రెడ్డి కళ్లు శాంతిస్తాయంటే.. మావి కూలగొట్టు.. పేదల జోలికి మాత్రం వెళ్లకు
- చిత్తశుద్ధి ఉంటే కొడంగల్ రెడ్డికుంట లో ఉన్న నీ ఇల్లు కూల్చు
- పైసల పిచ్చి ఉంటే.. నాలుగు కోట్ల మంది చందాలు వసూలు చేసి రేవంత్ కు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు
- డిల్లీకి కప్పం కట్టడానికి.. కుర్చీ కాపాడుకోవడానికి చందాలు వేసి ఇద్దాం.. కానీ పేద ప్రజల దగ్గరకు మాత్రం రావొద్దు
- కందుకూరు రైతు ధర్నాలో పాల్గొన్న కేటీఆర్



కందుకూరు వార్త మిర్రర్ అక్టోబర్ 5 : సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కొండా సురేఖపై పరువునష్టం దావా వేస్తానని, చారాణా కోడికి బారాణా మసాలా అన్నట్టు ఉంది వీరి పాలన అని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా కందుకూరు మండల కేంద్రంలో చేపట్టిన రైతు ధర్నాలో మాట్లాడారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ...సీఎం రేవంత్ రెడ్డి ఫోర్త్ సిటీ కోసం ఒక్క ఎకరం భూమిని కూడా సేకరించలేదన్నారు. ఫోర్త్ సిటీ పేరుతో ఫోర్త్ బ్రదర్స్, రియల్ ఎస్టేట్ కోసం అసైన్డ్ మెంట్ భూములను ,పేదల స్థలాలను గుంజుకోవాలని చూస్తున్నారన్నారు. ఫార్మాసిటీని రద్దు చేయాలని గతంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు కోదండ రెడ్డి డిమాండ్? చేశారని గుర్తు చేశారు. కానీ నేడు ఫార్మాసిటీ కోసం సేకరించిన భూముల్లోనే ఫోర్త్ సిటీని నిర్మిస్తున్నారన్నారు. ఫార్మాసిటీ భూములను రైతులకు వాపస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి రాగానే రైతు భరోసా, వడ్లకు బోనస్ ఐదు వందలు, రూ.రెండు లక్షల రుణమాఫీ ఇస్తానని హామీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి నేటికీ అమలు చేయలేదన్నారు. కౌలు రైతులకు బోగస్ మాటలు చెప్పాడన్నారు. రాష్ట్రంలో ప్రతి వర్గాన్ని సీఎం మోసం చేశారని ఆరోపించారు. రియల్ ఎస్టేట్ బ్రోకర్ల కోసం రీజినల్ రింగ్ రోడ్డు అలైన్ మెంట్ మారుస్తున్నారని మండిపడ్డారు. ఫోర్త్ సిటీ పేరుతో పేదల భూముల జోలికి వస్తే రైతులకు కోర్టుల్లో ఇబ్బందులు వస్తే రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ లీగల్ టీం అండగా ఉంటుందన్నారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేయలేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తానన్న హామీని నెరవేర్చకుండా గత 40 ఏండ్ల నుంచి పేద ప్రజలు నివసిస్తున్న ఇండ్లను హైడ్రా పేరుతో కూలగొడుతున్నారన్నారు. కమీషన్ల కోసమే మూసీ సుందరీకరణ చేపడుతున్నారని పేర్కొన్నారు. పేద ప్రజలపైన ప్రేమ ఉంటే ఆరు గ్యారంటీలు అమలు చేసి తీరాలన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, మహమూద్ అలీ, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, జైపాల్ యాదవ్, మంచిరెడ్డి కిషన్ రెడ్డి, పట్నం నరేందర్ రెడ్డి, మెతుకు ఆనంద్, మహేష్ రెడ్డి, ఎమ్మెల్సీలు సురభి వాణిదేవి, శంబిపూరి రాజు, నవీన్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్తీక్ రెడ్డి, చిలకమర్రి నర్సింహా, రజిని సాయిచంద్, మన్నే జయేందర్ ,నరసింహ రెడ్డి ,సురేందర్ రెడ్డి పలువురు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా దుర్గ నవరాత్రి వేడుకలు

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహాన్ని సందర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకుడు అక్బర్ అలీని సన్మానిస్తున్న నిర్వాహకులు, ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సంగిశెట్టి లక్ష్మీనారాయణ, బి ఆర్ ఎస్ నాయకులు రాసాల వెంకటేష్, కంఠమహేశ్వర దేవాలయం కమిటీ అధ్యక్షుడు రాపర్తి కరుణాకర్, కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్, అబ్బన గోని వంశీ, అందె నరేష్ బుగ్గ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వార్త మిర్రర్, నారాయణపురం

## ఫిలిప్పీన్స్‌కు మన బియ్యం

## ఆ దేశ వ్యవసాయశాఖ మంత్రితో మంత్రి ఉత్తమ్ వీడియో కాన్ఫరెన్స్

హైదరాబాద్: రాష్ట్రంలో ఉత్పత్తి అయిన బియ్యాన్ని ఫిలిప్పీన్స్ దేశానికి పంపించే ప్రక్రియకు పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తొలి అడుగు వేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం ప్రతి ఏటా సగటున 70 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఉత్పత్తి అవుతున్నాయి. ఇందులో రాష్ట్ర అవసరాలకు 24 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం వినియోగించుకొంటుండగా, మిగతా మొత్తాన్ని ఎఫ్‌సీఐకి లెవీ కింద పెడుతున్నారు. కాగా ఈ ఏడాది నుంచి రాష్ట్రంలో నాణ్యమైన సన్నబియ్యం ఉత్పత్తి పెంచాలని నిర్ణయించిన నేపథ్యంలో నేరుగా విదేశీ ఎగుమతులపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ దృష్టి పెట్టింది. నాణ్యతా కారణాల వల్ల ఫిలిప్పియన్లు గత కొన్నేళ్లుగా భారతదేశం నుంచి బియ్యాన్ని దిగుమతి చేసుకోవడం నిలిపివేశారు. ఈ నేపథ్యంలో శనివారం మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఫిలిప్పీన్స్‌కు బియ్యం ఎగుమతులపై ఆ దేశ వ్యవసాయ మంత్రి రోజేర్స్‌తో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఫిలిప్పీన్‌లకు ప్రతి సీజన్‌లో 3 టన్నుల వరకు బియ్యం ఎగుమతి చేసే అవకాశాలపై చర్చించారు. ఇద్దరు మంత్రుల చర్చలు స్నేహపూర్వక, సానుకూల వాతావరణంలో సాగాయి. తెలంగాణ రాష్ట్రంలో బియ్యం నాణ్యత గణనీయంగా మెరుగుపడినందున ఎగుమతి కోసం ప్రాథమికంగా చర్చలు జరిపినట్లు మంత్రి ఉత్తమ్ తెలిపారు. త్వరలో ఈ విషయమై కేంద్ర ప్రభుత్వంతో చర్చిస్తానని, అనంతరం ఫిలిప్పీన్స్ వెళ్లి నేరుగా ఆ దేశంతో చర్చలు జరుపనున్నట్లు చెప్పారు. అది కార్యరూపం దాల్చితే తెలంగాణ పౌర సరఫరాల శాఖకు ఇది మరో మంచి అవకాశం కానుంది.

## రుణమాఫీకి తెలంగాణ రైతుల ఎదురుచూపు

'అర్బన్ నక్సల్స్ ముఠా' నడుపుతోందని, ప్రజలు ఐక్యంగా ఉండి ఆ పార్టీ ప్రమాదకర ఎజెండాను తిప్పికొట్టాలన్నారు. బ్రిటిష్ ప్రభుత్వం బంజారాలను వేధించిందని, బ్రిటీషర్లు దేశాన్ని వదిలివెళ్లిపోయిన తర్వాత ఆ వేధింపులను కాంగ్రెస్ కొనసాగించందన్నారు. బంజారాలను ప్రధాన స్రవంతిలోకిరాకుండా అడ్డుకుందన్నారు. వాషిం జిల్లాలోని పొహారాదేవి గ్రామంలో నిర్మాణం పూర్తిచేసుకున్న బంజారా విరాసత్ మ్యూజియం భవిష్యత్తుతరాలకు బంజారా సమాజం గొప్ప సంస్కృతిని పరిచయం చేస్తుందన్నారు. ఆ గ్రామంలోని జగదాంబ మాత ఆలయాన్ని మోదీ సందర్శించి పూజలు చేశారు. సంత్ సేవాలాల్ మహారాజ్, సంత్ రామారావు మహారాజ్ సమాధులను సందర్శించి నివాళి అర్పించారు. కాగా, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం 18వ విడత కింద 9.5కోట్ల మంది రైతుల ఖాతాల్లోకి రూ.20వేల కోట్లను ప్రధాని బదిలీ చేశారు.

## కర్చీఫ్ వేస్తే కుదరదు

తయారు చేయాలని ఇంధనశాఖను చంద్రబాబు ఆదేశించారు. నిజానికి, గత ఐదేళ్లలో సంప్రదాయేతర ఇంధన రంగంలో ఇష్టారాజ్యం సాగింది. అస్మదీయులకు నాటి జగన్ ప్రభుత్వం భారీగా ప్రాజెక్టులు కట్టబెట్టింది. కానీ, అవేవీ కార్యరూపం దాల్చలేదు. 5,287 మెగావాట్ల పవన, 12,075 మెగావాట్ల సోలార్, 17,055 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ యూనిట్లను అస్మదీయ ఇండోసోల్, షిరిడీ సాయి, అదానీ వంటి సంస్థలకు కట్టబెట్టింది. వేలాది ఎకరాలను కూడా కేటాయించింది. పంప్డ్ స్టోరేజీ జల విద్యుత్తు ప్రాజెక్టుల కోసం రిజర్వాయర్లకు సమీపంలోనే భూములను అప్పగించింది. ఈ పనులేవీ గడచిన ఐదేళ్లలో ముందుకు సాగలేదు. మొదట దరఖాస్తు చేసుకున్నవారికి మొదటి ప్రాధాన్యం అనే విధానాన్ని నాటి జగన్ ప్రభుత్వం అవలంభించింది. వాస్తవానికి కేంద్ర మార్గదర్శకాల మేరకు .. పంప్డ్ స్టోరేజీ జల విద్యుత్తు ప్రాజెక్టులను రివర్స్ టెండర్ విధానంలో కేటాయించాలి. పంప్డ్ స్టోరేజీ జల విద్యుత్తు ప్రాజెక్టుల కేటాయింపుల విషయంలో కేంద్రం ఆదేశాలను తుంగలోకి తొక్కి తన అస్మదీయులకు నేరుగా ప్రాజెక్టులను నాడు జగన్ అప్పగించేశారు. భూములు పొందినవారంతా .. ప్రాజెక్టులను నిర్మించేందుకు శ్రద్ధ చూపలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, రాష్ట్రంలో సంప్రదాయేతర ఇంధన వనరుల రంగంలో పది లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా ఏడున్నర లక్షల మంది యువతకు ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యాన్ని నిర్ధేశించుకుంది. ఈ నేపథ్యంలో, రాష్ట్రంలో క్లీన్ ఎనర్జీ పాలసీని తీసుకువస్తోంది. రాష్ట్రంలో సంప్రదాయేతర ఇంధనోత్పత్తి సంస్థల స్థాపనకు సరళీకృత విధానాలు క్లీన్ ఎనర్జీ సొల్యూషన్స్‌ను ప్రోత్సహించడం. సహజ విద్యుత్తు, సంప్రదాయేతర ఇంధనోత్పత్తిని బ్యాలెన్సు చేసుకుంటూ గ్రిడ్‌పై భారం పడకుండా సమన్వయం చేసుకోవాలి. సంప్రదాయేతర ఇంధన ఉత్పత్తుల పరికరాల తయారీకి ప్రోత్సాహం. క్లీన్ ఎనర్జీ నాలెడ్జ్ – స్కిల్ డెవల్‌పమెంట్ సెంటర్ ఏర్పాటు. పునరుద్పాదక విద్యుత్తు సంస్థలకు ప్రోత్సాహకంగా కేటాయించే భూములకు స్టాంప్ డ్యూటీ, భూ బదలాయింపు ఫీజు మినహాయింపు. ఎస్‌జీఎస్టీ రీ యింబర్స్‌మెంట్ చేస్తారు. ఎలక్ట్రిసిటీ డ్యూటీ మినహాయింపు. రాష్ట్రంలోని 974 కిలోమీటర్ల పొడవైన సముద్రతీర ప్రాంతాన్ని సోలార్, విండ్ పవర్ ప్రాజెక్టుల స్థాపనకు వినియోగించుకోవాలి. మొత్తంగా 78.50 గిగావాట్ సోలార్, 35 గిగావాట్ విండ్, 22 గిగావాట్ పంప్డ్ స్టోరేజీ, 25 గిగావాట్ బ్యాటరీ స్టోరేజీ ఉత్పత్తేలక్ష్యం. ఏటా 1.50 మిలియన్ మెట్రిక్ టన్ను గ్రీన్ హైడ్రోజన్ ఇంధనం, రోజుకు 1000 టన్నుల బయో ఫ్యూయల్స్ వాడకం ఉండేలా చర్యలు.



## నూతన కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

రంగారెడ్డి జిల్లా వార్తా మిర్రర్ ప్రతినిధి... మన్సురాబాద్ డివిజన్ పరిధిలోని శ్రీ రాజరాజేశ్వరి వెల్ఫేర్ అసోసియేషన్ వారి నూతన కమ్యూనిటీ హాల్ ను ముఖ్యఅతిథిగా హాజరై ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి, మాజీ కార్పొరేటర్ కొప్పుల విటల్ రెడ్డి, మాజీ డివిజన్ అధ్యక్షులు టంగుటూరి నాగరాజు మరియు కాలనీ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు వెంకటరెడ్డి, సుధాకర్ రెడ్డి, జంగారెడ్డి, యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బడంగ్ పేట్ మున్సిపల్ కార్యాలయంలో స్వర్గీయ గడ్డం వెంకస్వామి జయంతి

రంగారెడ్డి జిల్లా ( వార్త మిర్రర్ ప్రతినిధి )= అక్టోబర్ 5 : మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన స్వర్గీయ గడ్డం వెంకస్వామి జయంతి కార్యక్రమంలో పాల్గొన్న లిటిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఎంతో మంది పేదలకు అండగా ఉండి సేవలు అందించిన వెంకటస్వామి జయంతి కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషమని అన్నారు. దాదాపు కొన్ని దశాబ్దాలుగా లోక్ సభ సభ్యునిగా, రాష్ట్ర మంత్రిగా ఆయన చేసిన సేవలు ఎంతో మందికి ఆదర్శం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్, కమిషనర్ జి.రఘు, కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, డీఈఈ జ్యోతి రెడ్డి, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, బంగారి ప్రభాకర్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

రంగారెడ్డి జిల్లా ( వార్త మిర్రర్ ప్రతినిధి )= అక్టోబర్ 5 : మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట కార్పొరేషన్ మామిడిపల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కి ఆలయ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... దేవాధి దేవుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి యేల్మేటి అమరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆదిల జంగయ్య, సతీష్ గౌడ్, వంగేటి మధుసూదన్ రెడ్డి సహా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రభుత్వాలపై విమర్శల వార్తలు రాసే జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు పెట్టడం సరికాదు

**- ఆర్టికల్ 19 (1) (ఏ) ప్రకారం జర్నలిస్టుల హక్కులు రక్షించబడతాయి ..సుప్రీం కోర్ట్**

న్యూఢిల్లీ వార్త మిర్రర్ ప్రతినిధి....

ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ వార్తలు రాసిన జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు పెట్టటం ఎంత మాత్రమూ సరికాదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. విమర్శనాత్మక వార్తలు రాసిన సదరు జర్నలిస్టును అరెస్టు చేయకుండా మధ్యంతర రక్షణను దేశ అత్యున్నత న్యాయస్థానం మంజూరు చేసింది. తనపై ప్రభుత్వం నమోదు చేసిన కేసును కొట్టివేయాలని కోరుతూ ఉత్తరప్రదేశ్‌కు చెందిన జర్నలిస్ట్ అభిషేక్ ఉపాధ్యాయ్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ హృషికేష్ రాయ్, జస్టిస్ ఎస్వీఎన్ భట్టితో కూడిన ధర్మాసనం విచారించి.. 'ప్రజాస్వామ్య దేశాల్లో అభిప్రాయాలు వ్యక్తపరిచే స్వేచ్ఛను గౌరవిస్తారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 (1) (ఏ) ప్రకారం జర్నలిస్టుల హక్కులు రక్షించబడతాయి' అని సుప్రీంకోర్టు పేర్కొన్నది. జర్నలిస్టులు రాసిన కథనాలను ప్రభుత్వంపై విమర్శలుగా భావించి ఆయా జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు పెట్టకూడదని సూచించింది. అలా చేస్తే అది భావప్రకటన స్వేచ్ఛకు విఘాతం కలిగించినట్లే అవుతుందని పేర్కొన్నది. అదేవిధంగా జర్నలిస్ట్ అభిషేఖ్ ఉపాధ్యాయ్‌ను అరెస్టు చేయకుండా సుప్రీంకోర్టు మధ్యంతర రక్షణ మంజూరు చేసింది.

# బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న..అందెల శ్రీరాములు

రంగారెడ్డి జిల్లా ( వార్త మిర్రర్ ప్రతినిధి )= అక్టోబర్ 5 : మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బిజెపి నియోజకవర్గ కార్యాలయంలో కార్పొరేషన్ సభ్యత్వం నమోదు కన్వీనర్ బడంగ్ పేట్ మాజీ సర్పంచ్ నడికుడ యాదగిరి గారి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి సభ్యత్వ నమోదు కార్యశాల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధిలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు రాజకీయాలు చేస్తూ మహేశ్వరం ప్రాంతాన్ని అభివృద్ధిని గాలికి వదిలేసారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీతోనే మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ప్రజలు కూడా భారతీయ జనతా పార్టీని ఆదరిస్తున్నారని అన్నారు. ప్రతి బూత్ లో 100కు పైగా సభ్యులను బిజెపి కుటుంబంలోకి సభ్యత్వ నమోదు ద్వారా ప్రతి ఒక్కరూ చేర్చాలని, అలా చేయడం ద్వారా బూత్ స్థాయి లో పార్టీ పటిష్టంగా అవుతుందని తెలిపారు. బడంగ్ పేట్ కార్పొరేషన్ లో అతి పెద్ద పార్టీగా భారతీయ జనతా పార్టీ రానున్న రోజుల్లో అవతరించబోతుందని ఆ లక్ష్యం కోసం మనందరం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య యాదవ్ , బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి



అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి కార్పొరేటర్లు దడిగ శంకర్, నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు ఏనుగు ప్రభాకర్ రెడ్డి, తర్రే మల్లేష్ యాదవ్, జక్కిడి మధుసూదన్ రెడ్డి, సహకార బ్యాంకు డైరెక్టర్లు పెత్తుల పుల్లారెడ్డి, రాజు ముదిరాజ్, కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి జోరాల ప్రభాకర్, ఏనుగు రాంరెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, కళ్లెం లక్ష్మారెడ్డి, నిమ్మల రవికాంత్ గౌడ్, ఓబిసి మోర్చా నాయకులు లాలం సందీప్, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షులు నివేదిత, మంగపతి, సాయి సంతోష్, నర్సింగ్ క్యారగారి అరవింద్, మధు, ప్రవీణ్ గౌడ్ బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో కిక్కిరిసిపోయిన పల్లె వెలుగు బస్సులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 5

జగిత్యాలలో జిల్లా లో పల్లె వెలుగు బస్సులు కిక్కిరిసి పోతున్నాయి. ఖాళీ లేనంతగా ప్రయాణికులతో నిండిపోయి శ్వాస ఆడ లేని పరిస్థితుల్లో కిక్కిరిసిన ప్రయాణికులతో ఆర్టీసీ బస్సులు నడుస్తుండడంతో ఇద్దరు సొమ్మసిల్లి పడిపోయారు. పండగ సెలవులుకావడంతో ఆర్టీసిలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యంతో బస్సులన్నీ ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. ఎంగిలిపూల బతుకమ్మతో విద్యాసంస్థలకు సెలవులు రావడంతో పిల్లలతో పెద్దలు స్వగ్రామాలకు చేరుకుంటున్నారు. బస్ స్టేషన్ లు, ఆర్టీసీ బస్సులు ప్రయాణికులతో రద్దీగా మారాయి. జగిత్యాల జిల్లాలో గ్రామీణ ప్రాంతాలకు వెళ్ళే పల్లె వెలుగు బస్సుల్లో ప్రమాదకరస్థాయిలో ప్రయాణికులు ప్రయాణిస్తున్నారు. పరిమితికి మించి ఓవర్ లోడ్ తో బస్సులు తిరిగే పరిస్థితి ఏర్పడింది. జగిత్యాల నుంచి రాయికల్ మండలం దావన్ పల్లికి వెళ్లే ఆర్టీసీ పల్లె వెలుగు బస్సులో 150 మంది వరకు ప్రయాణికులు ఎక్కారు. జగిత్యాల నుంచి నాగునూర్ లచ్చక్కపేట,రంగపేట, ఆలూరు, వీరాపూర్, మీదుగా ధావన్ పల్లికి ఒకే ఒక బస్సు ఉండడంతో పండుగ, పూట ప్రయాణీకులతో బస్సు కిక్కిరిసిపోయింది. దావనపెల్లి కి అదనంగా ఇంకొక వేయాలని ప్రజలు కోరుతున్నారు. సొమ్మసిల్లి పడిపోయిన ఇద్దరు మహిళలు ప్రయాణీకుల రద్దీతో బస్సు ప్రమాద స్థాయికి చేరింది. కిక్కిరిసిన ప్రయాణీకులతో ప్రమాదస్థాయిలో బస్సు బయలుదేరడంతో శ్వాస ఆడక ఇద్దరు మహిళలు సొమ్మసిల్లి పడిపోయారు. మహిళా ప్రయాణికులు ఆవేదనతో ఆందోళన వ్యక్తం చేశారు. రద్దీకి తగ్గట్టుగా



బస్సులు వేయాలని డిమాండ్ చేశారు. ఫ్రీ బస్సు ప్రయాణంతో ప్రతినిత్యం ఇదే పరిస్థితి ఉంటుందని మరికొందరు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పండగ పూట ప్రభుత్వం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తిరుమల శంకర్ రాయికల్ ప్రతినిధి

# కళ్యాణ లక్ష్మి, సిఎం సహాయ నిధి చెక్కులు నిరుపేదల పాలిట వరం

**ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 5

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ గూడెటి రెడ్డి సంఘంలో రాయికల్ పట్టణ, మండలానికి చెందిన 40 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 9 లక్షల 66 వేల రూపాయల విలువగల చెక్కులను, 25 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ ద్వారా మంజూరైన 25 లక్షల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....కళ్యాణ లక్ష్మి, సిఎం సహాయ నిధి చెక్కులు నిరుపేదల పాలిట వరం..కళ్యాణ లక్ష్మి చెక్కులు ఇంకా కొన్ని పెండింగ్ ఉన్నాయి అని దృష్టికి వచ్చిందని త్వరిత గతిన మంజూరుకు చొరవ తీసుకుంటానని అన్నారు.వరద ప్రభావిత ప్రాంతాలలో తాత్కాలిక మరమ్మత్తులు కోసం 30 లక్షల నిధులు మంజూరు అయ్యాయి అని, పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులను, ప్రజా ప్రతినిదులను ఆదేశించారు..తెలంగాణ రాష్ట్రం లో విద్య వైద్యానికి పెద్ద పీఠ..ప్రతి కుటుంబానికి డిజిటల్ కార్డుల ప్రక్రియ పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభం అయిందని, పారదర్శకంగా సంక్షేమ పథకాల అమలుకు దోహదం చేస్తుంది అని అన్నారు.అభివృద్ధి విషయం లో రాజకీయాలకు అతీతంగా ఉంటా...కుల మత భేదం లేకుండా అందరి సంక్షేమం కోసం పని చేస్తా అన్నారు.వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల కేటాయింపు



విషయంలో సమస్య తన దృష్టికి వచ్చిందని, పరిష్కరిస్తానని అన్నారు.రైతులకు వరి ధాన్యం కొనుగోలు విషయం లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి అని, ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని కోరారు.రాయికల్ పట్టణం లో లైబ్రరీ ఏర్పాటుకు కృషి చేస్తా, జిల్లా కలెక్టర్ కూడా సానుకూలత వ్యక్తం చేశారు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ మోర హనుమండ్లు, వైస్ చైర్మన్ గంద్ర రమాదేవి, ప్యాక్స్ ఛైర్మెన్ ఏనుగు మల్లారెడ్డి, కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఎమ్మార్వో ఖయ్యూమ్, ఎంపీడీవో చిరంజీవి, నాయకులు కొల శ్రీనివాస్, రవీందర్ రావు, నాయకులు మర్రిపల్లి శ్రీనివాస్ గౌడ్, ముఖీధ్, జక్కుల చంద్ర శేఖర్, ముత్తన్న, రాజమౌళి, సమల్ల వెను, పల్లపు నర్సయ్య, లక్ష్మి నారాయణ, నరేష్, ప్రవీణ్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీ లు, ప్రజా ప్రతినిదులు, నాయకులు, అధికారులు, పాల్గొన్నారు.



## ఏ.ఎన్.ఆర్ సిల్క్స్ షోరూం ని ప్రారంభించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

రంగారెడ్డి జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి...గడ్డి అన్నారం డివిజన్లో సీనియర్ నాయకులు బర్ల శివరాం సాయి కృష్ణ గార్లకు చెందిన నూతన కాంప్లెక్స్ లో ఏ.ఎన్.ఆర్ సిల్క్స్ షోరూంను ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం నూతన యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భవానీ ప్రవీణ్, డివిజన్ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, యాద శంకర్, ప్రదీప్ గౌడ్, విక్కీ, రాములు తదితరులు పాల్గొన్నారు.



## గడ్డం వెంకటస్వామి జయంతి సందర్భంగా తన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన: కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**- పేదల పక్షపాతి( కాక )అందించిన సేవలు చిరస్మరణీయం**

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ సభ్యులు( కాక) గడ్డం వెంకటస్వామి అలియాస్ (గుడిసెల వెంకటస్వామి) జయంతి సందర్భంగా వివేక్ వెంకటస్వామి తో కలిసి హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ వద్ద వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, సంస్థాన్ నారాయణపురం మండల కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ సందర్భంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గడ్డం వెంకటస్వామి చిన్నతనం నుంచి కార్మికుల కర్షకుల కష్టాలు దగ్గర నుండి చూసి ఎలాగైనా కార్మికుల జీవితాల్లో వెలుగు నింపాలని కంకణం కట్టుకున్న యోధుడు అని అన్నారు ఎంపీగా కేంద్రమంత్రిగా జాతీయస్థాయి కార్మికుల పక్షపాతిగా ఆయన ఎన్నో సేవలు చేశారని స్వర్గీయ గడ్డం వెంకటస్వామి ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయం అని అన్నారు

## హైదరాబాద్ లో తగ్గని రియల్ ఎస్టేట్ జోరు

**- దేశంలో మరే సిటీకి లేనన్ని సౌకర్యాలు హైదరాబాదుకు ఉండడమే రియల్ జోరుకు కారణం..**

**- శ్రీ వెంకటేశ్వర రియల్ ఎస్టేట్ అధినేత బండారు సుధాకర్ రెడ్డి**



హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి

దేశంలో పరిస్థితులు ఎలా ఉన్నా గ్రేటర్ హైదరాబాద్ మాత్రం రియల్ ఎస్టేట్ జోరు తగ్గడం లేదు అని అన్నారు. శ్రీ వెంకటేశ్వర రియల్ ఎస్టేట్ అధినేత బండారు సుధాకర్ రెడ్డి. హైదరాబాదుకు ఉన్న సౌకర్యాలు ఇక్కడి నగర అభివృద్ధి రియాల్టీ మార్కెట్ ను. 365 రోజులు బిజీగా ఉండేలా చేస్తున్నాయి అని అన్నారు ఎన్నికల సమయంలో ప్రభుత్వాలు మారి రియల్ జోరు తగ్గిందని వాదనలు వినిపించిన మనీ సర్క్యులేషన్ లేదని వినిపించడమే కానీ ఓవైపు రిజిస్ట్రేషన్లు మరోవైపు నిర్మాణ అనుమతులు ఎక్కడ తగ్గడం లేదని అన్నారు. నగరంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్ లోని నివాసాలని హైడ్రా అధికారులు కూల్చి వేస్తున్నప్పటికిని వ్యాపారం తగ్గలేదని అన్నారు దేశంలో మరో సిటీకి లేనన్ని సౌకర్యాలు భాగ్యనగరానికి ఉన్నాయని అన్నారు మెట్రో లైన్ పొడిగింపు, ఎక్స్ప్రెస్ హైవే నిర్మాణ పనులు, రీజనల్ రింగ్ రోడ్డు తో రియల్ జోరుకు కారణమని రాజకీయ విశ్లేషకులు బండారు సుధాకర్ రెడ్డి తెలిపారు.



## అన్నపూర్ణ దేవి అవతారంలో దర్శనం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 5

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం మార్కండేయ నగర్ లో శ్రీ నవదుర్గ సేవ సమితి అధ్వర్యంలో ప్రతిష్టించిన అమ్మవారు శనివారం అన్నపూర్ణ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు, కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, పిఎసిఎస్ ఛైర్మెన్ ఏనుగు మల్లారెడ్డి, కౌన్సిలర్ మ్యాకల కాంతారావులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సుమారు రెండు వేల మంది భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దీక్షా స్వాములు, భక్తులు, మహిళలు, నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనది

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 5

పీఆర్ టీయూ టిఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా రాయికల్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత దాసరి కృష్ణహరిని శనివారం సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రమేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఉత్కృష్టమైనది అని విద్యార్థుల భవిష్యత్తును తీర్చి దిద్దే గొప్ప బాధ్యత ఉపాధ్యాయులపై ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దొంతి సతీష్, మండల అధ్యక్షులు అంతడుపుల గంగారాజం, ప్రధాన కార్యదర్శి రాపర్తి నర్సయ్య, ఉపాధ్యక్షులు కడకుంట్ల అభయ్ రాజ్, కార్యదర్శి చెట్ పల్లి బాపూరావు, సహ కార్యదర్శి సిలివేరి రమేష్, గాజెంగి రాజేశం, ఉషకోల రాము, గడికొప్పుల నరేష్, దావన్ పెల్లి సురేందర్ పాల్గొన్నారు.



## ఘనంగా జి.వెంకటస్వామి జయంతి ఉత్సవాలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 5

మాజీ కేంద్ర మంత్రివర్యులు స్వర్గీయ జి.వెంకటస్వామి జన్మదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగగా నిర్వహించుటకు ఆదేశించినందున జి.వెంకటస్వామి జయంతి ఉత్సవాలు జగిత్యాల జిల్లా రాయికల్ పురపాలక సంఘం, నందు ఘనంగా నిర్వహించనైనది. ఈ కార్యక్రమంలో చైర్మన్ శ్రీ మోర హన్మాండ్లు, 4వ వార్డు కౌన్సిలర్ తురగ శ్రీధర్ రెడ్డి, కమీషనర్ ఏ.జగదీశ్వర్ గౌడ్, మేనేజర్ బి.వెంకటి, జే.ఏ.ఓ. శివకుమార్, మరియు ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొని నివాళులు అర్పించారు.



## పనులు నాణ్యతగా త్వరిత గతిన చేపట్టాలి.
## కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్.

కల్వకుర్తి అక్టోబర్ 5 వార్త మిర్రర్ ప్రతినిధి:- ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ల పనులను అసంపూర్తిగా వదిలేసిన పనులను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి గారి చొరవతో అసంపూర్తిగా ఉన్న పనులకు నిధులు కేటాయించారు. శనివారం కల్వకుర్తిలో ఉన్న డబల్ బెడ్ రూమ్ వద్ద జరుగుతున్న పనులను పరిశీలించడం జరిగింది. డబల్ బెడ్ రూమ్ లను పేదలకు తొందర్లోనే పంపిణీ చేస్తామని చెప్పారు.కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీమ్మల శ్రీకాంత్ రెడ్డి శానవాజ్ ఖాన్,మిర్యాల శ్రీనివాస్ రెడ్డి, నాని యాదవ్, జమ్ముల శ్రీకాంత్ తదితరులు జరుగుతున్న పనులను పరిశీలించారు పనులు పూర్తి చేసి లబ్దిదారులకు అందజేస్తామని తెలిపారు.



## మృతుడి కుటుంబానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ 5000 రూపాయలు ఆర్థిక సాయం

కల్వకుర్తి, కడ్తాల్ అక్టోబర్ 5 వార్త మిర్రర్ ప్రతినిధి:-కడ్తాల్ మండలంలోని గానుగుమర్ల తండా గ్రామ పంచాయతీకి చెందిన ఇస్లావత్ మోతి అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ వెంటనే గానుగు మర్ల తండా కు చేరుకొని మోతీ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మోతి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.తదుపరి మోతి కుటుంబ సభ్యులకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ"5000 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ శారద పాండు, మాజీ వార్డు సభ్యులు శ్రీను, భీమన్ చందు, నాయకులు సూర్య కిషన్ రవి మహేష్ చందర్ అంజి జగన్ దేవుల లక్ష్మణ్ నవీన్ దేశీయ బాలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుర్గామాత సన్నిధిలో అన్నదాన కార్యక్రమం

### అన్నదాన పోషకులు డాక్టర్ శ్వేత ప్రియాంక- సుధీర్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 05 ఆధ్యాత్మిక భావంతో మానసిక శక్తి సిద్ధించడంతోపాటు సేవా దృక్పథం అలవడుతుందని సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, అన్నారు. దుర్గాదేవి నవరాత్రుల సందర్భంగా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన పోషకులు డాక్టర్ శ్వేతా ప్రియాంక - సుధీర్ దంపతులు దుర్గామాత సన్నిధిలో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ యొక్క అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి,చౌటుప్పల్ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, పాల్గొని దుర్గాదేవికి ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యువత ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆధ్యాత్మిక భావంతో మానసిక శక్తి సిద్ధించడంతోపాటు సేవా దృక్పథం అలవడుతుందని పట్టణ కేంద్రంలోని పలు వార్డులలో స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు. దుర్గాదేవి నవరాత్రులు ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకుంటూ లోక క్షేమం కోసం పూజలు, అన్నదానాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. అన్నదాన పోషకులు డాక్టర్ శ్వేతా ప్రియాంక సుధీర్ దంపతులను ఈ సందర్భంగా అభినందించారు. ఆ దుర్గాదేవి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మాజీ చౌటుప్పల్ పట్టణ అధ్యక్షులు మొగుదాల రమేష్



గౌడ్, భవాని యూత్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఒరగంటి రాజేందర్ గౌడ్, కన్వీనర్ బొబ్బిళ్ళ సుభాష్ ముదిరాజ్, అధ్యక్షులు ఒరగంటి మహేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి చింతకింది శ్రీనివాస్ గౌడ్, పుర ప్రముఖులు బత్తుల విప్లవ్, ఉడుగు వెంకటేష్ గౌడ్, కాసుల వెంకటేశం, మునుకుంట్ల సత్యనారాయణ, జంగయ్య, ఉడుగు శ్రీనివాస్ గౌడ్, అన్నమోని గోవిందరాజ్, గోషిక నరేందర్, మచ్చేందర్, బొబ్బిళ్ళ రాజేందర్, కాలేశ్వర్, ఎరసాని సతీష్, ఉత్సాహ కమిటీ సభ్యులు సందీప్, బొబ్బిళ్ళ ఉత్తేజ్, ఒరగంటి వరుణ్, పెద్దగోని వర్షిత్, ఒరగంటి లక్కీ పట్టణ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ద్యాప నిఖిల్ రెడ్డి.

ఊర్కొండ అక్టోబర్ 5 వార్త మిర్రర్ ప్రతినిధి:-ఊర్కొండ మండలంలోని మాధారం గ్రామానికి చెందిన జంగమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది.విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్,కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ద్వారా రూ"5000 అందజేశారు. మృతురాలి కుటుంబానికి అన్ని రకాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, యువసేన సభ్యులు పాల్గొన్నారు



## బాలాపూర్ గణేష్ లడ్డు తో డిల్లీ రాజధాని ఎక్స్‌ప్రెస్ లొ బయలుదేరిన..కొలన్ శంకర్ రెడ్డి

రంగారెడ్డి జిల్లా ( వార్త మిర్రర్ ప్రతినిధి )= అక్టోబర్ 5 : ప్రపంచ ప్రసిద్ధి గాంచిన బాలాపూర్ గణేష్ భగవానుని మహిమ గల లడ్డూ ను తీసుకొని 2024 లడ్డు విజేత 30.1000/ది కైవసం చేసుకున్న బిజెపి రాష్ట్ర నేత , మాజీ సింగల్ విండో చైర్మెన్ కొలన్ శంకర్ రెడ్డి ఆ లడ్డూ ను ప్రధాని నరేంద్ర మోదీ కి అందజేయడానికి రాజధాని ఎక్సప్రెస్ రైలు ద్వార సికింద్రబాద్ నుండి మిత్రులతో కలిసి లడ్డూ ను తీసుకొని బయలు దేరడం జరిగింది ,ఈ సందర్భంగా బీజేపీ నేత లడ్డూ విజేత కోలన్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ చారిత్రాత్మక బాలాపూర్ గణేష్ లడ్డూ ను ప్రధాని మోదీ కి ఇవ్వడమే తన ధర్మం అన్నారు, మోదీ దేశం కోసం దేశ ప్రజలకు చేస్తున్న అభివృద్ధి కి దేవుడు ఆయనకు మరింత శక్తి సామర్దాలు కల్పించాలని దేవుడితో వేడుకుంటూ లడ్డూ ను అందించడానికి ఢిల్లీ బయలు దేరాము నాతో పాటుగా రాష్ట్ర బీజేపీ నేతలు డి శ్రీనివాస్, గాజుల మధు , నీల రవినాయక్, చెవ్వ శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో న్యూ డైమెన్షన్ విజయం

### - హెూం మంత్రి అనిత చేతుల మీదుగా కప్ అందుకున్న కెప్టెన్ సుష్మ స్వరాజ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

సిబిఎస్ఈ క్లస్టర్ 7 రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో భువనగిరి న్యూ డైమెన్షన్ పాఠశాల విద్యార్థులు ఘన విజయం సాధించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తూని (పాయకరావుపేట ) శ్రీ ప్రకాష్ విద్యానికేతన్ పాఠశాలలో జరిగిన కబడ్డీ పోటీల్లో భువనగిరి న్యూ డైమెన్షన్ పాఠశాల అండర్ - 14 విద్యార్థులు ద్వితియ స్థానాన్ని గెలుపొందారు. టీం కెప్టెన్ జనగాం సుష్మా స్వరాజ్ రాష్ట్ర హెూంశాఖ మంత్రి వలుగపూడి అనిత చేతుల మీదుగా కప్, పథకాలను అందుకున్నారు. రాష్ట్ర స్థాయిలో కబడ్డీ ధ్వితీయ స్థాయిలో గెలుపొందడం పట్ల విద్యార్థులను సువాలి ఎస్టేట్ చైర్మెన్ పులిమామిడి సుభాష్ రెడ్డి, డైరెక్టర్ పులిమామిడి సుచిత్రా సుభాష్ రెడ్డి, ప్రిన్సిపాల్ స్వేతా రెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు



## బాధిత కుటుంబాలను పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు

వార్త మిర్రర్ మల్లాపూర్ అక్టోబర్ 05 :మల్లాపూర్ మండలంలోని గుండంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు జక్కుల కొమరయ్య ఇటీవల రోడ్డు ప్రమాదనికిగురై చికిత్స పొందగా శనివారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు గ్రామంలోని బాధితుల ఇంటికి వెళ్లి పరామర్శించారు.రోడ్డు ప్రమాదానికి గురైన రెబ్బస్ నరేష్ ను పరామర్శించారు.ఇటీవల గ్రామానికి చెందిన కొత్తపెల్లి నవీన్ తండ్రి మరణించగా వారి కుటుంబాన్ని , ర్యా పని మహేష్ భార్య మరణించగా వారి కుటుంబాన్ని, పాశ్తేపు జలపతి తండ్రి మరణించగా వారి కుటుంబన్ని కూడా పరామర్శించారు. అలాగే మహిళలకు సబ్సిడీ గ్యాస్ ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు వెంట మల్లాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అంతడుల పుష్పలత నర్సయ్య, గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాసం రాజా తిరుపతి ,మాజీ సర్పంచులు మామిడి లక్ష్మారెడ్డి, భూపెల్లి దేవయ్య, డప్పుల నరేష్ ,గంగాధర్ ముత్యాల సత్తయ్య ఉరుమడ్ల శ్రీను, శేఖర్, చింటూ ,అశోక్ తదితరులు ఉన్నారు



## అన్నపూర్ణ దేవిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన భారతీయం చైర్మన్ డా,రమేష్ సాగర్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేలు గ్రామంలో శ్రీశ్రీశ్రీ దుర్గామాత భక్త బృందం ఆధ్వర్యంలో 19వ వార్షిక ఉత్సవం పురస్కరించుకొని ప్రతిష్టించిన అన్నపూర్ణ దేవి అవతారంలో ఉన్న దేవిమాత ని దర్శించుకున్న భారతీయం చైర్మన్, వివేకానంద మెడికల్ సెంటర్ నిర్వాహకులు డాక్టర్ రమేష్ సాగర్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో దీక్షతో సాంప్రదాయ పద్ధతిలో అమ్మవారి పూజలు నిర్వహించి అమ్మవారి దీవెనలు పొందాలని తెలిపారు ఈ కార్యక్రమంలో దుర్గాదేవి దీక్ష స్వాములు శివానంద్ సాగర్, అజయ్ రెడ్డి, ఉత్సవ కమిటీ అధ్యక్షులు చిలుక రాజు రాజు, భాస్కర ఈశ్వర్, వీరమల్ల శ్రీనివాస్, కట్కూరి జగత్ కుమార్ , వీరమల్ల జంగయ్య, జాజుల రాజు, కట్కూరి నరసింహ, కట్కూరి జనార్ధన్, ఉత్సవ కమిటీ సభ్యులు సర్వేలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## లెనిన్ నగర్ లో ఫ్యామిలీ డిజిటల్ కార్డు నమోదు కార్యక్రమం

మణుగూరు, అక్టోబర్ 5, వార్త మిర్రర్,

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లెనిన్ నగర్ లో ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్టులో భాగంగా శుక్రవారం ఫ్యామిలీ డిజిటల్ కార్డు నమోదు కార్యక్రమాన్ని డిప్యూటీ తాసిల్దార్ సమ్మయ్య ప్రారంభించారు ఏరియాలో ఉన్నటువంటి నివాసాలకు వెళ్లి వివరాలను సేకరించడం జరిగింది.ఈ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ సమ్మయ్య మాట్లాడుతూ గుర్తింపు కార్డు ద్వారానే ఇందిరమ్మ ఇల్లు పింఛన్లు ప్రభుత్వ పథకాలు అన్ని డిజిటల్ కార్డు ద్వారానే వస్తాయని రాష్ట్రవ్యాప్తంగా ఫ్యామిలీ కార్డు ప్రతి కుటుంబం పొందాలని రేషన్ కార్డు ఉన్నవాళ్లు లేని వాళ్ళు సర్వే అధికారులకు మీ పూర్తి వివరాలు తెలియజేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ డిపార్ట్మెంట్ శ్రీను మున్సిపల్ ఆఫీసర్ ఎం.శ్రీనివాస్,పినపాక ఆర్ ఐ టు ఆప్కా రమేష్, కాంగ్రెస్ నాయకుడు కొర్లకుంట అప్పారావు, సి.పి.ఐ పార్టీ నాయకుడు రమేష్ ,గండూరి రవి కిరణ్ పాల్గొన్నారు.



## వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి ..ఏలిమేటి అమరేందర్ రెడ్డి

రంగారెడ్డి జిల్లా ( వార్త మిర్రర్ ప్రతినిధి )= అక్టోబర్ 5 : మహేశ్వరం నియోజకవర్గం మామిడిపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయ అధ్యక్షుడు లాల్ శేఖర్ గౌడ్ ఆహ్వాన మేరకు మాజీ ఎమ్మెల్యే మరియు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి తో కలిసి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో ప్రత్యేక పూజలో పాల్గొన్న కాంటెస్టెడ్ ఎమ్మెల్యే మరియు పిసిసి కార్యదర్శి ఏలిమేటి అమరేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దీప భాస్కర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ ఆదిల జంగయ్య, సతీష్ గౌడ్, వంగేటి మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## ఆర్థిక సహాయం అందజేత

సంస్థాన్ నారాయణపూర్ అక్టోబర్ 5:( వార్త మిర్రర్ )

గత వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించిన సంస్థాన్ నారాయణ పూర్ మండల వాచ్యతండా సీనియర్ డీలర్ వాంకుడొతు రత్తు నాయక్ కుటుంబ నికి జిల్లా రేషన్ డీలర్లు సంఘము ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులకు50000 రూపాయల ఆర్ధిక సహాయం జిల్లా అధ్యక్షుడు ఎలాగల రాజయ్య, రాష్ట్ర కార్యదర్శి కందుల శంకర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కోయలగూడెం వెంకటేశం, జిల్లా ఉపాధ్యక్షుడు ఐతరాజు యాదయ్య, జిల్లాకోశాధికారి ఎడ్ల దర్శన్ రెడ్డి మండల అధ్యక్షుడు దూడల బుచ్చయ్య, డీలర్లు చిలుకూరి శ్రీనివాస్, కొలను సుదర్శన్, సిహెచ్ సత్యనారాయణ, కొనరెడ్డి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## వర్కాల లక్ష్మమ్మభౌతిక కాయాన్ని నివాళులర్పించిన ఎమ్మెల్యే బాలు నాయక్

పీ. ఏ.పల్లి అక్టోబర్ 05 వార్త మిర్రర్ :

పీ.ఏ.పల్లి మండలం ఘణపురం గ్రామానికి చెందిన వర్కాల లక్ష్మమ్మ మరణించిన విషయం తెలుసుకొని వారి స్వగృహంలో వర్కాల లక్ష్మమ్మ భౌతిక కాయాన్ని నివాళు లర్పించి,బాధిత కుటుంబానికి పరామర్శించి,భరోసా కల్పించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.వారితో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్లయ్య యాదవ్,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్ధన్,మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడియా నాయక్, కశిరెడ్డి నారాయణ రెడ్డి,మాజి ఎంపీపీ ప్రతాప్ రెడ్డి,యువజన కాంగ్రెస్ నాయకులు రమేష్ నాయక్,మండల ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## 108 రకాల ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించిన భక్తులు

### - అమ్మవారిని దర్శించుకున్న మండల అధికారులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 5

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని మైతాపూర్ గ్రామ శ్రీగిరి పర్వతం పై కొలువుదీరిన శ్రీ కనకదుర్గాదేవి అమ్మవారిని శనివారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి. చిరంజీవి, మండల పంచాయతీ అధికారిని సుష్మా దర్శించుకున్నారు. అనంతరం నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మూడవ రోజు భక్తులు 108 రకాల ప్రసాదాలను అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వేణు,ఆలయ కమిటీ అధ్యక్షులు బుస గంగ మల్లయ్య,ప్రధాన కార్యదర్శి శివనీతి అమరేందర్, కోశాధికారి బేతి రాజు, సభ్యులు శివనీతి గంగారెడ్డి, నాగిరెడ్డి రఘుపతి, పాలడుగు లింగారెడ్డి, గంగుల భూమేష్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతిని పూజించే పండుగ బతుకమ్మ ....మంత్రి సీతక్క

### ఓయూలో విద్యార్థులు ప్రొఫెసర్లతో కలిసి బతుకమ్మ ఆడిన మంత్రి సీతక్క



సికింద్రాబాద్, వార్తా మిర్రర్ అక్టోబర్ 5... ప్రకృతిని పూజించే అరుదైన పండుగ బతుకమ్మ సంస్కృతిని ముందు తరాలకు అందించాల్సిన అవసరం ఉందని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి సీతక్క అభిప్రాయపడ్డారు. ఓయూలో ఉద్యోగ సంఘాలు నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మహిళా ఉద్యోగులతో కలిసి బతుకమ్మ ఆడారు. సహజసిద్ధమైన వాతావరణం, స్థితిగతులను దాటి ప్రస్తుత సమాజం చాలా దూరం ప్రయాణించిందన్న సీతక్క..... బతుకమ్మ పూల పండుగకు తెలంగాణ సమాజానికి వందల ఏళ్లుగా ఉన్న అనుబంధాన్ని గుర్తు చేశారు. పూలు, చెట్టు, పుట్ట, నీటిని పూజించుకునే అద్భుతమైన సమాజం తెలంగాణ అని గుర్తు చేశారు. సహజమైన ఔషధ గుణాలు కలిగిన పూలను పూజించి చెరువుల్లో నిమజ్జనం చేయటం ద్వారా నీరు శుద్ధి అవుతుందని... ఇలా తెలంగాణలోని ప్రతి సంప్రదాయం వెనుక విజ్ఞానం ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఓయూ మహిళా ఉద్యోగులకు సీతక్క బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. పోరాటాల ప్రతిరూపం సమ్మక్క సారలమ్మల ప్రాంతం నుంచి వచ్చిన సీతక్క ఉస్మానియా గడ్డపై జరగుతున్న బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొనడం ఓయూకు గర్వకారణమని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. లక్ష్మీనారాయణ అభిప్రాయపడ్డారు. ఏటా ఓయూ ఉద్యోగ సంఘాలు ఏర్పాటు చేస్తున్న బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొంటున్న మహిళా ఉద్యోగులకు ఓఎస్డీ ప్రొఫెసర్ రెడ్యానాయక్, యూజీసీ డీన్ ప్రొఫెసర్ జి. మల్లేశం బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం చొరవ చూపాలని ఓయూ ఎన్జీవో సంఘం అధ్యక్షుడు జ్ఞానేశ్వర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్యాకల్టీ ఆఫ్ లా డీన్ విజయలక్ష్మి, ప్రొఫెసర్ లావణ్య, ఉద్యోగ సంఘాల నాయకులు నాగరాజు, శివశంకర్, అక్బర్ బేగ్, విజయ్ కుమార్, రాకేష్, అవినాష్, ప్రణీత, హైమావతి, స్వాతిరెడ్డి, సుధ, సహాసిని, లక్ష్మి, అపర్ణ, సునిత, రేణుక, భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. మహిళా ప్రొఫెసర్లు, బోధన, బోధనేతర ఉద్యోగులు పాల్గొని బతుకమ్మ ఆడారు.

# దేవీ నవరాత్రులలో లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ

### భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో అమ్మవారికి 108 రకాల నైవేద్యాలు

### నైవేద్యాల పోటీలలో గెలిచిన వారికి బహుమతిగా చీరలు పంపిణీ





దేవరకొండ అక్టోబర్ 05 వార్త మిర్రర్ :లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలోని భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో దేవీ నవరాత్రుల సందర్భంగా శనివారం నాడు అమ్మవారు అన్నపూర్ణాదేవి గా భక్తులకు దర్శనం ఇచ్చారు. భక్తులు అమ్మవారికి ఎంతో ఇష్టమైన 108 రకాల ప్రసాదాలతో అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. 108 నైవేద్యాలు ప్రసాదించిన భక్తులకు లయన్ జెడ్ సి వనం భిక్షమయ్య వారి సతీమణి యాదమ్మ లు లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర వారి ఆధ్వర్యంలో డ్రా పద్ధతిలో విజేతలుగా నిలిచిన పగిడిమర్రి యాదశ్రీ, పగిడిమర్రి అరుణ లకు చీరలను బహుమతిగా పంపిణీ చేశారు. అనంతరం లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ఆధ్వర్యంలో అమ్మవారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు అన్నప్రసాద వితరణ అందజేశారు. ఈ సందర్భంగా సహస్ర ప్రెసిడెంట్ శివ పార్వతి మాట్లాడుతూ దేవీ నవరాత్రులు మహిళలకు ప్రత్యేకమని ఆ అమ్మవారి అనుగ్రహం కలుగుతుందని అన్నారు. నవరాత్రులలో మహాశక్తికి ప్రతీకగా భావించే దుర్గామాతను పూజిస్తారనీ దుర్గాదేవిని ఆరాధించడం ద్వారా మనిషి జీవితంలోని అన్ని దుఃఖాలు తొలగిపోతాయని, జీవితంలో సానుకూలత, బలం చేకూరుతుందని నమ్మకం అంటున్నానే ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు భక్త మార్కండేయ స్వామి దేవాలయ అధ్యక్షులు జగదీశ్వర్, కమిటీ సభ్యులు మస్న మణిదీప్, చేరుపల్లి ఎల్లయ్య, మస్నా గిరి, రావిరాల వీరయ్య, చార్టెడ్ ప్రెసిడెంట్ పున్న శైలజ, నారని బాలామణి, శిరం దాసు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.





## ఎమ్మార్పీఎస్ టి ఎస్ గుడిపల్లి మండల అధ్యక్షుడుగా ఎర్ర శ్రీనివాస్

గుడిపల్లి అక్టోబర్ 05 వార్త మిర్రర్ :ఎమ్మార్పీఎస్ టి ఎస్ దేవరకొండ నియోజకవర్గ ఇంచార్జ్ పొట్ట మురళి ఆధ్వర్యంలో అంగడిపేట ఎక్స్ రోడ్లో ఎమ్మార్పీఎస్ టీఎస్ గుడిపల్లి మండల అధ్యక్షునిగా ఎర్ర శ్రీనివాస్ కి పొట్ట మురళి నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది. సందర్భంగా వారు మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండల పదవి బాధ్యతలు అప్పగించిన కమిటీ సభ్యులకు ఈ జాతికి వెన్నంటూ ఉండి జాతి బాగు కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు ఏలేటి నరసింహ తరి గోవర్ధన్ వివిధ మండల అధ్యక్షులు పీఏ పల్లి మండల అధ్యక్షులు రమనంపల్లి వెంకటయ్య చందంపేట మండల అధ్యక్షులు అందుగుల సైదులు దేవరకొండ అధ్యక్షుడు కొమ్ము ఉదయ్ ఎర్ర సైదులు మహేందర్ బాషిపాక రవి మద్దిమడుగు అచ్యుతు కుమార్ ఓట్టెపు గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## రైతుల రుణ మాఫీ పై చేసే తప్పుడు ప్రచారాలు నమ్మొద్దు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్

సంస్థాన్ నారాయణపురం. అక్టోబర్.05.( వార్త మిర్రర్ )

రైతులకు రుణమాఫీపై తప్పుడు ప్రచారాలు నమ్మొద్దని రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు, సంస్థాన్ నారాయణపురం మండలంలోని చిల్లాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కరంటోత్ శ్రీనువాస్ నాయక్ అధ్యక్షతన డాకు తండా, కొర్ర తండా, చిల్లాపురం, లచ్చమ్మ గూడెం గ్రామల్లలో ఉన్న కాంగ్రెస్ కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు,ఈ సందర్భంగా ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను కిందిస్థాయి నుండి ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కారం చేసేందుకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు,ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బుజ్జి, జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, గుత్త ప్రేమ్చందర్ రెడ్డి, బిక్షపతి నాయక్,ఏపూరి సతీష్, కత్తుల లక్ష్మయ్య, ఎర్పుల సుదర్శన్, బన్సీలాల్, కొర్ర శంకర్, జంగయ్య, లాలు నరసింహ, నాను తదితరులు పాల్గొన్నారు



## సచివాలయ నగర్ లో ఘనంగా 2 వ రోజు శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

ఎల్బీనగర్ 5 అక్టోబర్ నస్థలిపురం సచివాలయ నగర్ కాలనీ లోని శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు శనివారం కన్నుల పండుగగా జరిపారు. తిరుమల తిరుపతి లోని శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను తలపించే విధంగా జరుగుతున్న వేడుకలలో భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. శనివారం ఉదయం మంగళ వాయిద్యాలు, సుప్రభాత సేవ, గరుడ హోమం, శ్రీవారి కళ్యాణ మహోత్సవం, అన్నదాన కార్యక్రమం, సాయంత్రం పుర వీధులలో కల్పవృక్ష వాహనంపై స్వామి వారి తిరువీధి ఉత్సాహం, బ్రహ్మశ్రీ డాక్టర్ జీవి రామకృష్ణ మూర్తిచే ప్రవచనాలు, వేద పండితుల తో కన్నుల పండుగ నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కుటుంబ సమేతంగా హాజరైప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొలిశెట్టి లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి పి.సత్యనారాయణ, కో చైర్మన్ కే ఎల్ గణపతి, వైస్ చైర్మన్ జగదీష్ కుమార్, కోశాధికారి శ్రీధర్, సహ కోశాధికారి రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## ఉప్పరమోని ఆగయ్య మృతదేహానికి నివాళులర్పించి ఆర్థిక సాయం అందజేసిన ప్రజల మనిషి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

సంస్థాన్ నారాయణపూర్ అక్టోబర్ 5:( వార్త మిర్రర్ ) నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన ఉప్పరమెని ఆగయ్య ముదిరాజ్ అనారోగ్యంతో శుక్రవారం మధ్యాహ్నం మృతి చెందాడు. వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం గా అందజేసిన ప్రజల మనిషి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామిఈ ఆర్థిక సహాయం మాజీ వార్డ్ మెంబర్ ఉప్పరమెని యాదయ్య,క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్ చేతుల మీదుగా వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు నయీమ్ షరీఫ్, పిఏసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ,జక్క బుషి,పూలమోని నరసింహ, గట్టు గోపాల్,మారగోని లక్ష్మయ్య, ఎర్రోళ్ల లింగస్వామి, రేవన పెల్లి గోపాల్, పుచ్చుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## సీతార ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ అక్టోబర్ 05 వార్త మిర్రర్ :

దేవరకొండ పట్టణంలోని 20వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి కొండ్ర మల్లేశ్వరి శ్రీశైలం యాదవ్ గారి కుమారుడు కొండ్రా సుజీత్ తాటికోల్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన సీతార ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై,సీతార ఫ్యామిలీ రెస్టారెంట్ ను ప్రారంభించి,హెూటల్ యజమాని సుజీత్ ని శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.అనంతరం హెూటల్ యజమాని శ్రీశైలం యాదవ్, సుజీత్ ఎమ్మెల్యే బాలు నాయక్ ను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నందగిరి బాలరాజు పార్థీవ దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 05

చౌటుప్పల్ మండలం రెడ్డి బావి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నందగిరి బాలరాజు అనారోగ్యంతో మరణించడంతో శనివారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి బాలరాజు పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెడ్డి బావి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నందగిరి బాలరాజు చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. నివాళులు అర్పించిన వారిలో మండల పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదగోని శేఖర్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు గంగాపురం వెంకటేష్, మాజీ సర్పంచులు నందగరి శ్యామ్,ఆవుల మల్లయ్య, వెంకటేష్, చరణ్, నరేష్, తదితరులు ఉన్నారు.



## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిపై పోరాడాలి

### సీతారాం ఏచూరి ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, రవినాయక్

మిర్యాలగూడ అక్టోబర్ 5:- ( వార్త మిర్రర్) కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా, రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వి.వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి ఎం. రవినాయక్ లు అన్నారు. శనివారం మిర్యాలగూడ మండలం భగ్య గోపసముద్రం తండా సిపిఎం రెండవ శాఖ మహాసభ నిర్వహించారు. మహాసభల సందర్బంగా ఇటీవల మరణించిన అఖిలభారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి మహాసభలో ఘనంగా నివాళులర్పించారు. ఈ మహాసభల సందర్బంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నల్ల చట్టాలను తెచ్చి రైతాంగ వ్యతిరేక కార్యక్రమం చేస్తు మత రాజకీయాలు చేస్తుందని ఆరోపించారు. బిజెపి అధికారంలో వచ్చినప్పటి నుంచి ప్రజల్లో మతతత్వాన్ని రెచ్చగొడుతూ నిత్యం దాడులకు ప్రేరేపిస్తుందని అన్నారు. మహిళలపై నిత్యం అత్యాచారాలు జరుగుతున్నాయని ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. ఎప్పటికైనా ప్రజలకు అండగా నిలబడి నికరంగా పోరాడి ప్రజలను హక్కులను కాపాడేది కమ్యూనిస్టులేనన్నారు. కార్యక్రమంలో నాయకులు రవి, భాగ్యనాయక్ , హుష్యా నాయక్, వినోద్ నాయక్, కస్నా నాయక్, బాబు, దేవిలాల్ పాల్గొన్నారు



## అన్నపూర్ణాదేవి అలంకరణలో అమ్మవారు

మిర్యాలగూడ అక్టోబర్ 5:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం యాద్గారుపల్లి గ్రామంలో శ్రీకనకదుర్గ అమ్మవారి దేవి శరన్నవరాత్రుల మహెూత్సవం సందర్భంగా మూడవరోజు శ్రీ కనకదుర్గ అమ్మవారు అన్నపూర్ణ దేవి అవతారంతో ప్రజలకు దర్శనం ఇచ్చింది. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కర్త బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యాద్గారుపల్లి గ్రామంలో వెలిసిఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారు గత 24 సంవత్సరాల నుండి అమ్మవారు దేవాలయములో వైదిక విధి విధానంగా శ్రీ మహాకాళి శ్రీ మహాలక్ష్మి శ్రీ మహా సరస్వతి త్రిముత్తాత్మిక శ్రీ దుర్గా శరన్నవరాత్రి మహెూత్సవములు భక్తిశ్రద్ధలతో పురస్కారంగా దేవిప్రేరణలచే గ్రామ పెద్దలు, ప్రజలు సంకల్పించి శరన్నవరాత్రులు జరుపుకోవాలని 9 రోజులు పూజాధి కార్యక్రమంలో పాల్గొని మనసా వాచా కర్మణా శ్రీ దుర్గాదేవిని సేవించి తరించాల్సిందిగా వారన్నారు. మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్ దంపతులు అమ్మవారిని దర్శనం చేసుకున్నారు వారికి శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయం వైపు నుండి ఆలయ నిర్మాణకర్త బంటు వెంకటేశ్వర్లు ఘనంగా సన్మానం చేశారు. పీటల మీద కూర్చున్న దంపతులు అప్పనబోయిన రామకృష్ణ దంపతులు పాక మధు దంపతులు పాక అంజయ్య దంపతులు, తిప్పన ప్రతాప్, దుండిగాల శివ, మండే మణిదీప్, ఊరుకొండ రవి, నక్క వెంకన్న పాల్గొన్నారు

# లాభాల వాటా సవరించాలి

### మొత్తం లాభాలపై 33శాతం లాభాల వాటా చెల్లించాలి

### చోద్యం చూస్తున్న గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు

### హెచ్ఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్



మందమర్రి అక్టోబర్ 5: వార్త మిర్రర్ ప్రతినిధి రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం సింగరేణి విస్తరణ పేరిట సగం డబ్బులను పక్కనపెట్టి, మిగిలిన డబ్బులపై 33శాతం లాభాల వాటాను చెల్లించడం సరైనది కాదని, లాభాల వాటాను సవరించి, మొత్తం లాభాలైన 33 శాతం లాభాల వాటాను కార్మికులకు చెల్లించాలని సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్(హెచ్ఎంఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం,సింగరేణి యాజమాన్యం సింగరేణికి వచ్చిన వాస్తవ లాభాలు 4701 కోట్ల రూపాయలు అని ప్రకటించినప్పటికీ, మొత్తం లాభాల మీద లాభాల వాటా ప్రకటించకపోతే సింగరేణిలో గెలిచిన గుర్తింపు కార్మిక సంఘమైన ఏఐటియుసి, ప్రాతినిధ్య కార్మిక సంఘమైన ఐఎన్టీయూసీ లు ప్రతిఘటించకపోవడం కార్మిక ద్రోహంగా భావిస్తున్నామన్నారు. సింగరేణికి వచ్చిన మొత్తం లాభాలు 4701 కోట్ల రూపాయలపై 33 శాతం లాభాల వాటా రూపేణా 1550 కోట్ల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా ఇవ్వలేదని, గతంలో ఇంతకుముందు ఇలా ఎప్పుడు జరగలేదన్నారు. సింగరేణి విస్తరణ కోసమని విద్యుత్, సోలార్ అని ఏవో మాయమాటలు చెప్పి, కార్మికుల సొమ్ము 2281 కోట్ల రూపాయలను తీసుకుంటుంటే గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు చోద్యం చేస్తున్నాయని విమర్శించారు. ఎన్నడు లేని విధంగా సగం డబ్బులు పక్కన పెట్టి, మిగతా దానిలో 33 శాతం ఇచ్చిన అది కేవలం 16 శాతం మాత్రమే అవుతుందన్నారు. సింగరేణికి వచ్చిన మొత్తం లాభాలు 4701 కోట్ల రూపాయల నుండి విస్తరణ పేరుతో సగం డబ్బులు 2281 కోట్ల రూపాయలను పక్కనపెట్టి కేవలం మిగిలిన 2420 కోట్ల రూపాయలకు మాత్రమే 33 శాతం మాత్రమే లాభాల వాటా ఇవ్వడం తప్పని తెలిపారు. వెంటనే లాభాల వాటాను సవరించి, మొత్తం లాభాలైన 4701 కోట్ల రూపాయలపై ప్రకటించిన లాభాల వాటా 33 శాతం 1550 కోట్ల రూపాయలను సింగరేణి కార్మికులకు లాభాల వాటాగా పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు నారాయణ, ఏరియా ఉపాధ్యక్షుడు జే శ్రీనివాస్, వెల్ది సుదర్శన్, బోనాల శ్రీనివాస్, ఎర్ర శ్రీనివాసరెడ్డి, చొప్పరి రామస్వామి లు పాల్గొన్నారు.

# అవగాహన లేకనే లాభాల వాటాపై దుష్ప్రచారం

### ఏఐటియుసి కృషితోనే లాభాల వాటా

### ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలన్ని నెరవేరుస్తాం

### ఎస్సిడబ్ల్యూసి రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య



మందమర్రి అక్టోబర్ 5: వార్త మిర్రర్ ప్రతినిధి సింగరేణి 2023-24లో వచ్చిన లాభాలవాటపై కొన్ని కార్మిక సంఘాల నాయకులు అవగాహన లేకుండా మాట్లాడుతూ, దుష్ప్రచారం చేస్తున్నారని, 2009 నుండి 2024 వరకు వచ్చిన లాభాల వాటాపై ఏఐటీయూసీకి స్పష్టత ఉందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి)రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య తెలిపారు. సింగరేణి ఏరియాలోని కాసీపేట గని పై శనివారం నిర్వహించిన ద్వార సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ, ముఖ్యంగా కార్మికుల కోసం నిరంతరం శ్రమించే ఏఐటియుసి పై విమర్శలు చేస్తే, కార్మిక క్షేత్రంలో శిక్ష తప్పదని తెలిపారు. పిఎల్ఆర్ బోనస్ పై ఏఐటియుసి తో కలిపి నాలుగు జాతీయ కార్మిక సంఘాలతో ఢిల్లీలో జరిగిన చర్చల్లో పిఎల్ఆర్ బోనస్ 93,750 రూపాయలు చెల్లించుటకు ఒప్పందం కుదిరిందని, ఇది గత సంవత్సరం పిఎల్ఆర్ బోనస్ కంటే 8750 రూపాయలు అధికమని తెలిపారు. త్వరలో నిర్వహించు సమావేశాలలో పెర్క్స్ పై ఐటి మినహాయింపు గురించి చర్చిస్తామని, అదేవిధంగా ఇచ్చిన హామీలు నెరవేస్తామని తెలిపారు. గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీ కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలన్నీ ఒక్కొక్కటిగా నెరవేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గని కి చెందిన జూనియర్ అసిస్టెంట్ భవ్యశ్రీ సాధించిన సందర్భంగా ఆమెను కార్మిక సమక్షంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, నాయకులు చిప్ప నర్సయ్య, రత్నం ఐలయ్య గని పిట్ కార్యదర్శి గొల్ల శ్రీనివాస్, నాయకులు బొద్దుల వెంకటేష్, నర్సయ్య, సుభాష్ చంద్రబోస్, రాజ కొమరయ్య, నీలయ్య, మనోజ్, సాగర్, తిరుపతి, శివ గౌడ్, దేవులపల్లి శ్రీనివాస్, అరుణ్ కుమార్, అంజయ్య, కిషన్, నర్సిరెడ్డి, రత్నం రాయలింగు, అంజాద్ ఖాన్, సదానందం, గట్టు అశోక్, కోయాడ శ్రీనివాస్ లు పాల్గొన్నారు.



## దేవరకొండ ఎంపీడీవోని సత్కరించిన యూత్ కాంగ్రెస్ నాయకులు

దేవరకొండ అక్టోబర్ 05 వార్త మిర్రర్ :దేవరకొండ మండలం నూతన ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన డానియల్ ను శనివారం నాడు దేవరకొండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముకురోజు రాజు , యూత్ కాంగ్రెస్ నాయకులు దుబ్బ చరణ్,కొర్ర కుమార్, నేనావత్ మోతీలాల్,నీరురుకంటి వాసు,కోర్ర మహేందర్ లు ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో డానియల్ మాట్లాడుతూ మండలంలో మీకందరికీ కూడా నేను సుపరిచితుడేనని అన్నారు. విధులలో పారదర్శకంగా పనిచేయాలన్నారు. ముఖ్యంగా గ్రామాలలో పారిశుద్ధ్య పనులపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచి అంటువ్యాధులు ప్రబలకుండా దోమల నివారణకై బ్లీచింగ్ పౌడర్, ఫాగింగ్ చేయిస్తూ చర్యలు చేపట్టాలన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేర విధులలో అలసత్వం వహించకుండా విధులు నిర్వహిస్తామని వారన్నారు. మండలంలోని ఆయా గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటానని తన కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వర్తిస్తానని వారు తెలిపారు.



## కేకే 95వ జయంతి వేడుకలు

మిర్యాలగూడ, అక్టోబర్ 5:-( వార్త మిర్రర్) మాజీ కేంద్ర మంత్రి కాక గుడిసె వెంకట్ స్వామి 95వ జయంతి సందర్భంగా శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ మిర్యాలగూడ పట్టణంలోని వై జంక్షన్ వద్ద ఆయన విగ్రహానికి శనివారం పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాక వెంకట్ స్వామి తన జీవితం అంతా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం, పేద ప్రజల సంక్షేమం కోసం దర్పణం చేసిన గొప్ప నాయకులని అన్నారు. వారి జీవితం ఎంతో మంది నాయకులకు ఆదర్శమని అన్నారు. వారి బాటలోనే వారి కుమారులు, మనవళ్ళు నడుచుకుంటూ వారి సేవలను మరింత విస్తృతం చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి, కోడిరెక్క శౌరీ, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్ళపల్లి రవి, కొండలు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## ఎస్సీ రిజర్వేషన్ అమలు తర్వాతనే డీఎస్సీ ప్రకటించాలి..... బుషిపాక గణేష్ మాదిగ



సికింద్రాబాద్ వార్త మిర్రర్ అక్టోబర్ 5....ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేసిన తర్వాతనే డీఎస్సీ నియామక పత్రాలు అందించాలని మాదిగ స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బుషిపాక గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకలను అమలు చేయకుండా డీఎస్సీ నియామకాలు చేపడుతున్న సీఎం రేవంత్ రెడ్డి వైఖరిని ఓయూ మాదిగ విద్యార్థులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. ఓయూ ఆర్ట్స్ కాలేజ్ వద్ద విద్యార్థి నాయకుడు గణేష్ మాట్లాడుతూ ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకువచ్చి డీఎస్సీ పరీక్షలో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తానని అసెంబ్లీ సాక్షిగా మాట్లాడిన సీఎం తన మాటలను నిలబెట్టుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో డీఎస్సీ ప్రక్రియ 9వ తేదీ రోజు నల్ల రిబ్బన్లతో నిరసన ప్రదర్శనలు ఉంటాయని హెచ్చరించారు.



## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయి - సి ఐ, శ్రీనివాస్

ఏటూర్ నాగారం, అక్టోబర్ 5, వార్త మిర్రర్,

హెూప్ స్వచ్ఛంద సంస్థ మంగపేట వారి ఆధ్వర్యం లో నిర్వహిస్తున్నలి ములుగు జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను ఏటూరు నాగారం సి ఐ శ్రీనివాస్ ఈరోజు ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి అని, క్రీడల తో స్నేహ సంబంధాలు పెంచుకోవచ్చని తెలిపారు.హెూప్ స్వచ్ఛంద సంస్థ వారు నిర్వహిస్తున్న ఈ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజయవంతం గా పూర్తి అవడానికి క్రీడాకారులు సహకరించాలని కోరారు.హెూప్ స్వచ్ఛంద సంస్థ వారు ప్రజల కి ఉపయోగ పడే మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో హెూప్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు సయ్యద్ ఖలీద్,ఏటూరు నాగారం, మంగపేట యస్ ఐ లు తాజుద్దీన్, టి వి ఆర్ సూరి , జిల్లా మైనారిటీ అధ్యక్షులు అయ్యూబ్ ,మండల అధ్యక్షులు చిట్టమట రఘు జిల్లా కో ఆప్షన్ మెంబెర్ వాలియాబీ సలీం ,హెూప్ ప్రధాన కార్యదర్శి ఫయాజ్ ,ఉపాధ్యక్షులు మినహాజ్ ,హెూప్ సభ్యులు ప్రశాంత్ ,రవితేజ ,రియాజ్ ,అన్వార్ ,షారు ,ఇర్ఫాన్ ,తరుణ్ ,షహీద్ సుమన్ ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.



## దుర్గా నవరాత్రి ఉత్సవాల వేడుక లను భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్న కాలనీ ప్రజలు

మిర్యాలగూడ అక్టోబర్ 5:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలోని 6వ వార్డ్ ఇందిరమ్మ కాలనీలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ శనివారం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



## ఓయూలో ఘనంగా కాక వెంకటస్వామి 95వ జయంతి వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 5... దివంగత నేత కాక వెంకటస్వామి జయంతి కార్యక్రమాన్ని ఆల్ మాలా స్టూడెంట్అసోసియేషన్(అంసా )ఓయూ అధ్యక్షులు నామ సైదులు ఆధ్వర్యంలో 95వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ ఓయూ అంసా అధ్యక్షుడు నామ సైదులు మాట్లాడుతూ దళిత,బడుగు బలహీన వర్గాలు,కోసం , నిరంతరం పాటుపడి వ్యక్తి స్వరాష్ట్ర తెలంగాణ కోసం తన జీవితాంతం పోరాడిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీ గడ్డం వెంకటస్వామి (కాక ) అన్నారు. పేద ప్రజల బడుగు బలహీన వర్గాల కోసం తన జీవితం త్యాగం చేసిన గొప్ప నేత పేరును పెద్దపెల్లి జిల్లాకు కాకా వెంకటస్వామి పేరు పెట్టాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి సంఘాల నాయకులు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాజుల లింగం గౌడ్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వలిగొండ నరసింహ, టి ఎస్ ఏ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ ఎం శ్రీకాంత్ యాదవ్ , టిడిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు విజయ నాయక్ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వీరబోయినలింగం విద్యార్థి నాయకులు కరుణాకర్ రమేష్, నవీన్, సాయి విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.



## దేవీ శరన్నవరాత్రి మహోత్సవంలో చిన్నారి భరతనాట్య ప్రదర్శన

దేవరకొండ అక్టోబర్ 05 వార్త మిర్రర్ :శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం లో దేవీ శరన్నవరాత్రి మహోత్సవంలో భాగంగా మూడవ రోజు శనివారం నాడు శ్రీ వాసవి మాత శ్రావణ మంగళ గౌరీ అలంకారంతోను రాజేశ్వరి మాత కామేశ్వరి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చరు. శనివారం నాడు ఉదయం 5 గంటలకు సుప్రభాతం108 మంది వాసవి మహిళలచే పసుపు కొమ్ముల పూజ నిర్వహించారు 11.30 నిమిషాలకు సహస్ర కుంకుమార్చన తీర్థప్రసాద వినియోగం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఒకటవ తరగతి చదువుతున్న చిన్నారి రివ్యఅంజలి తో భరతనాట్య ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చేదెళ్ల వెంకటేశ్వర్లు కార్యదర్శి సముద్రాల ప్రభాకర్ కోశాధికారి కొత్త సుబ్బారావు వాసవి కళ్యాణ మండపం అధ్యక్షులు వాసా వెంకటేశ్వర్లు ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు కర్నాటి జనార్ధన్ కిరాణం అసోసియేషన్ అధ్యక్షులు నీలా బుచ్చయ్య కార్యదర్శి కర్ణాటి గోవర్ధన్ గుద్దేటి సత్యం పొంగునూరు శ్రీనివాసులు కర్నాటి పురుషోత్తం ఆర్యవైశ్య సంఘం సభ్యులు సముద్రాల సహదేవ్ కోరుకొండ సంతోష్ ఇ డుకల పుల్లయ్య అత్తకూరి ఆంజనేయులు నేనా భిక్షమయ్య వాసవి మహిళా సభ్యులు బెజవాడ మల్లేశ్వరి గార్లపాటి రజిని నీలా స్వప్న సముద్రాల విజయలక్ష్మి కుంచకూరి సంధ్య చేదేళ్ల శ్రీదేవి వాసవి వనిత క్లబ్ అధ్యక్షులు తణుకునూరు విజయ కార్యదర్శి మంచికంటి పద్మ కోశాధికారి కుంచకూరి శిరీష తదితరులు పాల్గొన్నారు.



## జిఎం కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

మందమర్రి అక్టోబర్ 5: వార్త మిర్రర్ ప్రతినిధి

ఏరియాలోని సింగరేణి జిఎం కార్యాలయంలో కమ్యూనికేషన్ సెల్ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. శనివారం నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాలకు సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు స్వరూప రాణి ఏరియా జిఎం దేవేందర్ లు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళలందరికీ చాలా ప్రత్యేకమైందని,తెలంగాణ ప్రతీకకు చిహ్నంగా నిలిచిన బతుకమ్మ వేడుకలను ప్రతి ఒక్కరు ఘనంగా నిర్వహించుకోవాలని కోరారు. సింగరేణి ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ ఉత్సవాలను కనుల పండుగ నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని మహిళలు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా బతుకమ్మ సంబరాలలో ఉత్తమ బతుకమ్మలను ఎంపిక చేసి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఏఐటీయూసీ ఏరియా ఇన్చార్జి బ్రాంచ్ సెక్రటరీ కంది శ్రీనివాస్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ జి.ఎం ఆఫీస్, అన్ని డిపార్ట్మెంట్ల హెచ్.ఒ.డి లు పాల్గొన్నారు.



## పేదల సంక్షేమం కోసం పరితపించిన నాయకుడు వెంకటస్వామి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 5.... గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్ రెడ్డి తో కలిసి తార్నాక లోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో జి. వెంకటస్వామి (కాకా) 95వ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ వెంకటస్వామి సేవలను గుర్తుచేసుకున్నారు. జి. వెంకటస్వామి తన రాజకీయ జీవితంలో రాష్ట్రాభివృద్ధికి చేసిన అనేక సేవలు, కార్మికుల హక్కుల కోసం చేసిన పోరాటాలు అందరికీ ఆదర్శంగా నిలుస్తాయని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పవన్ కళ్యాణ్, ప్రైవేట్ ఉద్యోగాల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంధం రాములు, విజయకుమార్, సుధాకర్, రాము, కిరణ్, భాస్కర్ నాయకులు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ ఏడీఏ క్షేత్ర పర్యటన

మందమర్రి అక్టోబర్ 5: వార్త మిర్రర్ ప్రతినిధి మండల పరిధిలోని వరి పత్తి కంది వంటి పంట చేలను చెన్నూర్ డివిజన్ వ్యవసాయ శాఖ ఏడిఏ బానోత్ ప్రసాద్ క్షేత్ర స్థాయిలో పర్యటించి పంట పొలాలను పరిశీలించారు.శనివారం మండలంలోని రామకృష్ణపూర్ (వి) గ్రామ శివారులోని వరి,పత్తి,కంది చేలను పరిశీలించారు.వరిలో సుడి దోమ, బాక్టీరియా ఎండాకు తెగులు,అగ్గి తెగులు ఆశిస్తున్నట్లు గుర్తించి,సుడి దోమ నివారణకు పొలం మడుల లోని నీటిని తొలగించి ఆరబెట్టాలని, డైనోట్ ఫురాన్ లేదా ఇమిడాక్లోప్రైడ్ వంటి మందులను మార్చి మార్చి పిచికారి చేసుకోవాలని సూచించారు.బాక్టీరియా ఎండాకు తెగులు నివారణకు కాపర్ హైడ్రాక్సిడ్ మరియు ప్లాంటామైసినల్ మిశ్రమాన్ని వాడాలని,అగ్గి తెగులు నివారణకు ట్రైసైక్లోజోల్ 120 గ్రాములు ఒక ఎకరానికి పిచికారి చేసుకోవాలని కోరారు.కంది పంటలో సూక్ష్మ పోషక లోప నివారణకు సూక్ష్మ దాతు మిశ్రమాన్ని పై పాటుగా అందించాలని అన్నారు.అనంతరం కేంద్ర ప్రభుత్వం రైతులకు అందించే పియం కిసాన్ పథకం పెట్టుబడి సాయం 18వ విడత నిధుల విడుదల కార్యక్రమం పై దృశ్య శ్రావణ మాధ్యమం ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి, వ్యవసాయ విస్తరణ అధికారులు ముత్యం తిరుపతి, కనకరాజు,గ్రామ రైతులు కోదూరి కృష్ణ,కుదిరే శ్రీను,అప్పని సాయి,కుదిరే నగేష్,నల్లపు వెంకటేష్, మేసినేని సురేష్, సంగ సత్యం లు పాల్గొన్నారు.ఎరువుల దుకాణాలు తనిఖీ....మండల పరిధిలోని ఎరువుల



దుకాణాలను చెన్నూర్ డివిజన్ వ్యవసాయ ఏడిఏ బానోత్ ప్రసాద్ తనిఖీ చేశారు. రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి బిల్లులను విధిగా రైతులకు అందించాలని, ఈపీఓఎస్ మెషీన్ల ద్వారా డార్లింగ్ నమోదు చేయాలని దుకాణ యజమానులను ఆదేశించారు.ఆయన వెంట ఏఓ కిరణ్మయి,ఏఈఓలు ముత్యం తిరుపతి కనకరాజు లు పాల్గొన్నారు.



## అంబేద్కర్ సేన ఆధ్వర్యంలో కాకా జయంతి వేడుకలు

### -పూలమాలలు వేసిన తుంగపిండి రాజేష్

మందమర్రి అక్టోబర్ 5: వార్త మిర్రర్ ప్రతినిధి

మాజీ కేంద్రమంత్రి స్వర్గీయ గడ్డం వెంకటస్వామి 95వ జయంతి వేడుకలు అంబేద్కర్ సేన ఆధ్వర్యంలో పట్టణంలో ఘనంగా నిర్వహించారు పట్టణంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో శనివారం అంబేద్కర్ సేన ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలకు కాంగ్రెస్ నాయకులు తుంగపిండి రాజేష్ ముఖ్యఅతిథిగా హాజరై కాక చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు తెలంగాణ తొలి,మలి దశ ఉద్యమ రథసారథి వెంకట స్వామి అని అన్నారు.ఎంతో మంది ఇండ్లు లేని నిరుపేదలకు హైదరాబాదులో ఇండ్లు ఇప్పించిన గొప్ప నాయకుడు కార్మికుల హక్కుల గురించి కార్మిక నాయకుడిగా కేంద్రమంత్రిగా కొట్లాడి సాధించిన గొప్ప కార్మిక నేత కాక వెంకట స్వామి అని ఆయన సేవలను కొనియాడారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి పౌరుడు నైతికంగా అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని నమ్మి తూచ తప్పకుండా ఆచరించి చూపిన మహనీయుడు అని, ఆయన జీవితం నేటి రాజకీయ నాయకులకు,యువతకు స్ఫూర్తిదాయకం అని అన్నారు.కాక జయంతి వేడుకలు రాష్ట్ర ప్రభుత్వం కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా జరుపుకోవడం అణగారిన వర్గాల వారికి దక్కిన గౌరవం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేన అధ్యక్షులు పసునూటి రమేష్, నూనె సాంబయ్య, జూల శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మార్పీఎస్ నాయకులు తుంగ పిండి విజయకుమార్,గోపిశెట్టి వీరన్న,శనిగారపు రాజేశం, చిప్పకుర్తి మల్లేష్ పాల్గొన్నారు.



## గాయపడ్డ నాయకులకు కేఎల్ఆర్ పరామర్శ

బాధిత కుటుంబాలకు భరోసా

మహేశ్వరం వార్త మిర్రర్ అక్టోబర్ 5 : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మంకాల్ గ్రామస్తులు శివగళ్ల యాదయ్య, గంగారాం తండాకు చెందిన సీనియర్ నాయకులు పాండు నాయక్ లను కె ఎల్ ఆర్ పరామర్శించారు. ఇటీవల గాయపడ్డ వారిద్దరిని ఇళ్లకు వెళ్లి యోగక్షేమాలు తెలుసుకున్నారు కిచ్చెన్న. తాను అండగా ఉంటానని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు లక్ష్మారెడ్డి. కార్యకర్తలకు, నాయకులకు ఏదైనా జరిగితే ఎల్లవేళ్లల అండగా ఉంటానని కేఎల్ఆర్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, అందుగుల సత్యనారాయణ, పాండురంగారెడ్డి, రఘుపతి, రాజు నాయక్, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మూసీ పరీవాహక ప్రక్షాళన పై బీఆర్ఎస్%-% బీజేపీ అసత్య ప్రచారాలు మానుకోవాలి ..టీపీసీసీ అధికార ప్రతినిధి చనగని దయాకర్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 5.... మూసీ ప్రక్షాళనపై బీఆర్ఎస్,, బీజేపీపార్టీలు చేస్తున్న గోబెల్ ప్రచారాన్నిమానుకోవాలని టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్ అన్నారు. నగరంలో మూసి పరీవాహక ప్రాంతం కలుషితనీరు తో ,పొల్యూషన్ వాటర్ తో నగర ప్రజలు సతమత మౌతున్నా గత ప్రభుత్వం వారిని ఏ మాత్రంపట్టించుకోలేదననారు. తే బీజేపీ , బీఆర్ఎస్ పార్టీలు మూసి బాధితులను రాజకీయంగా వాడుకున్నారు..బీఆర్ఎస్ పాలనలో అక్రమ కట్టడాలకు ఆజ్యం పోశారని ఆరోపించారు. ఈ మేరకు శనివారం ఓయూ ఆర్ట్స్ కాలేజీవద్ద ఆయన మీడియాతో మాట్లాడుతూ మూసీ ప్రక్షాళనపై బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు తమ రాజకీయ లబ్ధికో సం రాద్ధాంతం చేస్తున్నాయని, మూసీ ప్రక్షాళన తో హైదరాబాద్ నగరం సుందరంగా తయారు కావడంతో పాటు ఉమ్మడి నల్గొండ ప్రజలకు మేలు జరుగుతుందన్నారు.ఒకనాడు ఔటర్ రింగ్ రోడ్, శంషాబాద్ ఎయిర్పోర్ట్ లను అభివృద్ధి క్రమంలో అనేక నిరసలు వచ్చినా అప్పుడు అవి దేశానికి కొలమాకంగా మారాయన్నారు.మూసీ పరీవాహక ప్రాంత ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది..ఏఒక్క బాధితుడికి అన్యాయం జరకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.మల్కాజిగిరి బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ తీరు మూసీ బాధితుల వద్ద కాంగ్రెస్ ప్రభుత్వం పై విష ప్రచారం చేస్తున్నారని , ఇలాంటి అసత్య ఆరోపణలు, అబద్దాలు మానుకోవాలని హితవు పలికారు. మూసీ ప్రక్షాళన అంశం అభిబృద్ధి పై కట్టుబడి ఉందని, మూసీ పరీవాహక ప్రాంత ప్రజల భావిషత్తు ప్రభుత్వం చూసుకుంటదన్నారు. అసత్యప్రచారాన్ని చేస్తున్న బీఆర్ఎస్, బీజేపీ నాయకుల మాటలు నమ్మవద్దని మూసీ ప్రాంత ప్రజలను కోరారు.



## ఘనంగా కాక 95వ జయంతి వేడుకలు

మందమర్రి అక్టోబర్ 5: వార్త మిర్రర్ ప్రతినిధి స్వర్గీయ మాజీ కేంద్రమంత్రి కాకా వెంకట స్వామీ 95వ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణం లోని సిఈఆర్ క్లబ్ లో కాకా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్,ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సోత్కు సుదర్శన్ లు మాట్లాడుతూ కాకా వెంకటస్వామి కార్మికుల పక్షపాతి అని నిరంతరం కార్మికుల సంక్షేమానికి కృషి చేశారని అన్నారు.సింగరేణి సంస్థ నష్టాల పాలయి ఖాయిల పడ్డ పరిశ్రమను కాపాడిన గొప్ప నాయకుడు అని సింగరేణి కార్మికులు పదవి విరమణ అనంతరం ఇబ్బందులు పడకుండా ఉండేందుకు బొగ్గు గని కార్మికులకు పెన్షన్ స్కీం అమలు చేసిన ఘనత కాక వెంకటస్వామి కే దక్కిందన్నారు. పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన గోదావరి నీటిని అందించేందుకు కృషి ఇంటింటికి గోదావరి నీరు సరఫరా చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. హైదరాబాద్ చుట్టుపక్కల ప్రజలకు 70 వేల ఇల్లు ఇప్పించి గుడిసెల వెంకటస్వామి గా నిరుపేదల మనస్సులో చిరస్థాయిగా నిలిచిన గొప్ప వ్యక్తి వెంకటస్వామి అన్నారు. ఆయన బాటలోనే కుమారులు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, మనమడు పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ లు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పర్యటిస్తూ ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్నారని అన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పట్టణ మహిళా అధ్యక్షురాలు గడ్డం రజిని, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు నెరువట్ల శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పుల్లూరు లక్ష్మణ్,జిల్లా కార్యదర్శి బత్తుల రమేష్, మాజీ మండల అధ్యక్షులు కడారి జీవన్ కుమార్, ఐఎన్టీయూసీ నాయకులు కాంపల్లి సమ్మయ్య,దేవీ భూమయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు కనకం రాజు, వడ్లూరు సునీల్ కుమార్, మంద తిరుమల్,సట్ల సంతోష్, ఎండి ఆఫీస్,మంకు రమేష్, సుకూర్,నర్సింగ్, నర్సోజి,రాధ, సమత, శివ,కిరణ్, ఆంజనేయులు గౌడ్,సోత్కు ఉదయ్ రాజేష్, శ్రీనివాస్,లతో పాటు కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.




## సింగరేణి ఆధ్వర్యంలో కాక జయంతి వేడుకలు

మందమర్రి అక్టోబర్ 5 : వార్త మిర్రర్ ప్రతినిధి మాజి కేంద్రమంత్రి స్వర్గీయ గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలు సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం ఏరియా లోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో జి.ఎం జి.దేవేందర్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జి.ఎం మాట్లాడుతూ కాకా జయంతి వేడుకలు సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు .వెంకటస్వామి 1929 అక్టోబర్ 5 న హైదరబాద్లో జన్మించినవెంకటస్వామి చురుకైన ట్రేడ్ యూనియన్ వాది అని 1961 నుండి 1964 వరకు ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కు నాయకత్వం వహించారని గుర్తు చేశారు. డా బి ఆర్ అంబేద్కర్ ఎడ్యుకేషన్ సొసైటీని పబ్లిక్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ గా ఏర్పాటు చేశారని సొసైటీ బాగ్ లింగంపల్లి లోని క్యాంపస్ నుండి తొమ్మిది విద్యాసంస్థలను నడుపుతోందని అన్నారు.నేషనల్ హట్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శిగా ఉన్న సమయంలో 75,000 గుడిసెవాసులకు వసతి కల్పించి గుడిసెల వెంకటస్వామి బిరుదును పొందారని అన్నారు.కాంగ్రెస్ పార్టి కి విధేయుడైన వెంకటస్వామి,సాధారణ కాంగ్రెస్ కార్యకర్తగా తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించి ఉన్నత పదవులకు ఎదిగి, కరీంనగర్ జిల్లా పెద్దపల్లి, మెదక్ లోని సిద్దిపేట నుంచి లోక్ సభ సభ్యుని గా ఏడుసార్లు ఎన్నికై రికార్డు సృష్టించారనికేంద్ర మంత్రివర్గంలో కార్మిక మరియు పునరావాస శాఖ డిప్యూటీ మంత్రిగా పనిచేశారు.1995-96 లో కేంద్ర జౌళి మరియు కార్మిక శాఖ మంత్రిగా కూడా పనిచేశారని ఆయన సేవలను కొనియాడారు. లోకసభలో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ నాయకుడిగా,వివిధ పార్లమెంటరీ కమిటీలలో కూడా పనిచేశాడని, 1978-1982 మధ్య ఉమ్మడి ఏ.పీ కేబినెట్లో కార్మిక, పౌరసరఫరాల శాఖ మంత్రిగా కూడా పనిచేశారని అన్నారు.1982-1984 వరకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చీఫ్ గా ఉన్నారు.1969లో జరిగిన తొలిదశ తెలంగాణ ఉద్యమంలో ముఖ్య పాత్ర పోషించిన ఆయన 2009 నుండి జరిగిన మలిదశ తెలంగాణ ఉద్యమంలో కూడా చురుకుగా పాల్గొని తెలంగాణ ఏర్పాటులో ముఖ్య భూమిక పోషించారని అన్నారు.కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా పనిచేసిన సమయంలో సింగరేణి ఉద్యోగులకు అనేక సంక్షేమ పథకాలు అమలుకు కృషి చేశారని. పెన్షన్ స్కీం అమలు చేయడానికి కృషి చేశారని అన్నారు. 2004 సంవత్సరంలో సింగరేణి బిఐఎఫ్ఆర్ నుండి బయిటికి తీసుకోరావడానికి సంస్థకు ఉన్న అప్పులను రద్దుకు కృషి చేశారని ఆయన సేవలను గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం రాజేశ్వర్ రెడ్డి, ఏ.ఐ.టీ.యూ.సీ జి.ఎం కార్యాలయ ఫిట్ సెక్రెటరీ సాంబశివరెడ్డి, సి.ఎం.ఓ.ఏ.ఐ అధ్యక్షులు రమేష్,పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, డి.వై.పి.ఎం ఎం.డి ఆసిఫ్. జి.ఎం ఆఫీస్ హెచ్.ఓ.డీ లు, జి.ఎం కార్యాలయ మహిళా ఉద్యోగులు, పాల్గొన్నారు.